శ్రీరస్తు.

శ్రీమన్నారాయణపరబ్రహ్మణేనమః.

శ్రీమన్నారాయణ సచ్చిదానంద పరిపూర్ణ
పరబ్రహ్మవరప్రసాదలబ్ధకవితావిలాస
సందడి - నాగదాసప్రణీతంబైన

సత్యనారాయణవ్రతమాహాత్మ్యము- హరికథ.

ఈగ్రంథము.
లేఖకప్రమాదజనితదోషంబులులేకుండునటుల
సవరింపంబడి
ఏతద్గ్రంథకర్తగారిచే

చెన్నపురి
బరరారు-త్యాగరాయశాస్త్రులవారి
గీర్వాణభాషారత్నాకరముద్రాక్షరశాలయందు
ముద్రింపంబడెను.
౧౮౯౯ వ సం||



శ్రీసత్యనారాయణస్వామినేనమః.

సద్గ్రంథ ప్రకటన.

(సకలతత్వార్థదర్పణము- వచనకావ్యము సకలవస్తుతత్వరహస్యములఁ దెలియును-౧-౧-౨-౦) (మోక్షమార్గాదర్శము-వచనకావ్యము-మోక్షమార్గమునకుఉపాయమును తెలుపును-౦-౬-౦)(ప్రతిబంధత్యాగోపాయము-వచనకావ్యము-౦-౩-౦) (భగవద్గీతాకందార్థములు-స్త్రీలకుగూడబోధయగునట్లువ్రాయబడిన తెనుగు తాత్పర్యసహితము ౦-౧౦-౦) (పూర్ణబోధగీతార్థములు-౦-౨-౦) (వర్ణాశ్రమతత్వబోధము-వచనకావ్యము-౦-౬-౦) (దుర్మతఖండనము- వచనకావ్యము-౦-౬-౦)(మతవివాదపరిష్కారము-వచనకావ్యము-౦-౬-౦) (భక్తిదూషణనిరసనము- వచనకావ్యము-౦-౨-౦) (బ్రహ్మవిద్వైద్యసంవాదము-౦-౧-౦)(అంబరీషమహారాజునాటకము-౦-౪-౧) (పరతత్వబోధకీర్తనలు-౦-౨-౦) (ప్రారబ్ధదీపిక- అనుహరికథ-ఇదికాలక్షేపమునకుఉపయుక్తమయినది-౦-౪-౦)(సకలరోగనివారణోపాయము-అనుహరికథ-ఇదికాలక్షేపమునకుపయుక్తమైనది-౦-౪-౦)(అచలాంతరార్థప్రకాశము-వచనకావ్యము అచలముయొక్క అంతరార్థమును బోధించును-౦-౪-౦)(భద్రాచలమాహాత్మ్యము-అనుహరికథ-ఇందుభద్రుడనువానివృత్తాంతము శ్రీరామమూర్తిఅవతరించుట, గోపన్నగారిచరిత్రము మొదలగునవిగలవు-౦-౪-౦)(రోహిదాసుకబీరుదాసుసంవాదము-అనుహరికథ- ఇదికాలక్షేపమునకుపయుక్తమైనది- ౦-౬-౦) (నామదేవుచరిత్రము అనుహరికథ-ఇదికాలక్షేపమునకుపయుక్తమైనది-౦-౩-౦)(రంతిదేవుచరిత్రము-అనుహరికథ- ఇదికాలక్షేపమునకుఉపయుక్తమైనది-౦-౩-౦) (వైరాగ్యదీపిక-అనుహరికథ-ఇదికాలక్షేపమునకుపయుక్తమైనది-౦-౪-౦)(ధ్రువచరిత్రము- అనుహరికథ-ఇదికాలక్షేపమునకుపయుక్తమైనది-౦-౩-౦ (విష్ణునామమాహాత్మ్యము-తాత్పర్యసహితము-౦-౩-౦) (బ్రాహ్మణమాహాత్మ్యము-తాత్పర్యసహితము-౦-౩-౦) (శ్రీరామదండకము-౦-౧-౦) (పంచాక్షరీప్రభావము-౦-౩-౦)(రామనామప్రభావము-౦-౩-౦) (భగవద్గుణకీర్తలు-౦-౨-౦) (తారకనామకీర్తనలు-౦-౨-౦) (గురుపూజకీర్తనలు-౦-౧-౦) (శ్రీహరినామకీర్తనలు-౦-౨-౦) (శ్రీరామనామకీర్తనలు-౦-౨-౦)(సద్గురునామకీర్తనలు-౦-౨-౦) శ్రీరామకీర్తనలు-౦-౨-౦

ఇవి-మదరాసులో-బరూరు- త్యాగరాయశాస్త్రులవద్దదొరుకును.

శ్రీరస్తు.

చందాదారుల నామధేయములు.

మహారాజశ్రీ

కొండిమేల శ్రీరాములపంతులుగారు- కృష్ణవరము- మధురతా
వడ్లమానుచినసరసింహారావుగారువడ్లమానుగుంటూరుతా
వేములపల్లిసుబ్బయ్యగారు- వలదుబుచ్చయ్యగా-వందనము-
ఖమ్మంతాలూకా
వేములపల్లిలింగయ్యగారు- వల-నామయ్యగా-డిటో వందనం
వేములపల్లి రామయ్యగారు-వల- బుచ్చయ్యగా-డి-వందనము
పసుమర్తిజగ్గయ్యపుల్లయ్యశేషయ్యగార్లు-వలదునారయ్యగా
రు-డిటో తణకెళ్ళ
వంకాయలపాటిరామయ్యగారు-వ-లక్ష్మయ్యగా-డిటో రేగు
లచెలక
కేతేపల్లిబిచ్చమయ్యగారు-వలదు-శేషయ్యగారు-డిటో
సురియిలవరపువిస్సయ్యగారు- వలదు-కోటయ్యగారు- డిటో
కొండుపూరు శేషయ్యగారు-వ- పుల్లయ్యగా-డి-కోయచెలక
తేనాలరామయ్యగారు-వలదు- వీరయ్యగారు-ఖమ్మముమెట్టు
సోమాపెదకోటయ్యగారు-వ-వెంకయ్యగారు-డిటో
లనరసయ్యగారు-వలదు- నరసయ్యగారు-డిటో
పిచ్చయ్యగారుకొమారుడు మల్లయ్యగారు- కోమట్ల
గూడెం
తలజాలగోపయ్యగారుకొమారుడు- సీతారామయ్యగారు-
నందిగామతాలూకాతళ్ళూరు

శ్రీ ర స్తు.

శ్రీగురవేనమః.

శ్రీమన్నారాయణసచ్చిదానందపరబ్రహ్మణేనమః.

సత్యనారాయణవ్రతమాహాత్మ్యము - హరికథ.

శ్రీమన్నారాయణను । త్రామవినుతపరమపురుష దైవ లలామా। నామదిలోనిరతమునీ। నామముజపియింతుబ్రోవు నయగుణధామ॥

ద్విపద॥ కోరివెంకటరామగురుపదాబ్జములు । సారెకు భజియించి సకలదేవతల । వినుతిజేసియుమరివిఘ్నేశ్వరునకు । ప్రణుతియొనరించిభారతినెంచి। యిందిరాదేవికిహిమశైలసుతకు । వందనంబులొనర్చివసుధలోపలను । సకలసత్కవులనుసాధులమునుల । సకలంకభక్తులనాత్మలోదలచి । ప్రతిలేనిసత్యనారాయణస్వామి । వ్రతమహాత్మ్యము భక్తవరులెల్లసిల్ల । హరికథాసరణిగానతిభక్తితోడ । విరచింపబూనితి వినుడిసజ్జనులు॥

ముఖారిరాగం - ఆదితాళం.

సరసులారవినుడి। శ్రీ। సత్యనారాయణస్వామి మాహాత్మ్యము॥ సరసులా॥ పాపములెల్లను పరిహారంబగు శ్రీపతి పదములుజేరగవచ్చును॥ సరసులా॥ దారిద్ర్యంబును దగ్ధంబగుశ్రీ నారాయణుకృప చేరూఢిగభువి॥ సరసు ॥ తాపత్ర

యు వేదనలడఁగును మఱి యాపదలన్నియు నతిదూరముజను॥ సరసు॥ హరిమహిమయుగాని యాడెడకథలే కరమొప్పగ పుణ్య కథలనబరగును॥ సరసు ॥ కావునశ్రీహరి కథవిననొల్లక కేవలమూఢులు కీడొందెదరిల॥ సరసు॥నయముగ సందడి నాగదాసభవ భయమునుబాపిన భగవంతునికథ॥ సరసులార॥

వ॥ ఇప్పుడు నేను జెప్పుటకు ప్రారంభించినహరికథ యెటువంటిదనగా సకలపాపంబులను సకలరోగంబులను దారిద్ర్యాది సకలదుఃఖంబులను నశింపజేసి కోరినకోరికలొనగూర్చి శాశ్వతసుఖమొసగునట్టి సత్యనారాయణస్వామివ్రతమాహాత్మ్యంబుగావున నిదిముఖ్యముగా నిశ్చలచిత్తులరై వినుండి. అయితే యిదిముఖ్యముగా వినవలయుననుటకు కారణంబేమనిన॥ క॥ ఏకథలయందుపుణ్య। శ్లోకుడుహరి జెప్పబడును సూరిజనముచే। నాకథలుపుణ్యకథలని। యాకర్ణింపుమరు పెద్దలతిహర్షమునన్ ॥ తా ॥ ఏకథలయందు పుణ్యస్వరూపుడైన నారాయణమూర్తి పండితులచే జెప్పబడుచున్నాడో ఆకథలేపుణ్యకథలని పెద్దలగువారు మిక్కిలిసంతోషముతో వినుచుండెదరుగావున॥ క ॥ ఇతరకథావర్ణనములు। నతిహేయతనొందెచిత్త మనఘాత్మరమా। పతిచరితామృతరతిసం। సృతివేదనలెల్లబాయ జేయుమునీంద్ర ॥ తా॥ హరికథలుగానటువంటి పామరసంబంధమగు ఇతరకథలువర్ణించుటవలన మనస్సుమిక్కిలి అసహ్యమునుబొందినదిగనుక ఓమైత్రేయ మహామునీంద్రా లక్ష్మీభర్తయైన నారాయణుని కథయనే అమృతమును త్రావించి సంసార

దుఃఖములన్నియు బోజేయుమని విదురుండడిగిన విధంబున పామరసంబంధమగు చెడుకథలువినుట యందాసక్తిమాని యిట్టిపుణ్యప్రదంబగు హరికథలు వినుండయ్యలారా - మరి యునొక్కవిశేషంబుజెప్పెద నాకర్ణింపుడీ॥ క॥ భవము లకుమందుచిత్త। శ్రవణానందముమునుత్తు జనహితముహ రి। స్తవముపశుఘ్నుడుదక్క-ను। చెవులకుదనివయ్యెనెనేడి చెనటియుగలడే ॥ అనుభాగవత ప్రమాణానుసారముగా హరికథాశ్రవణము పునర్జన్మములేకుండా జేయునదియు ను మనస్సునకును చెవులకును ఆనందము గలుగజేయునది యును కేవలమోక్షాపేక్ష గలవారికి మిక్కిలి అనుకూలము నదియునైన హరినామస్తోత్రము పశుహంతకుడుదప్ప తక్క-నవాడెట్టి దుర్మార్గుడైనను నాచెవులుతృప్తిబొందినవి యికచాలుననిచెప్పడుగనుక మనమెప్పుడు వినుచున్నవేకా వా కాబట్టి మాటిమాటికి వినవలయునాయని నిరాదరణ జేయక మహాభక్తిశ్రద్ధలతో పలుమారు ఆనందరసాస్వా దనులై వినుండు॥

ఖరజురాగం - ఆదితాళం.

సత్యనారాయణవ్రతమహిమా। భవ। రహితమెన్నత రమా। పాయకసూతుడు శౌనకాదులకు బాగుగనెఱిగిం చినశ్రీ సత్యనారాయణవ్రతమహిమా। భవ। రహితమె న్నతరమా॥

వ॥ శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకుండగు శ్రీస త్యనారాయణస్వామి వ్రతమహిమ తొల్లినిఖిలపురాణవ్యా ఖ్యానవైఖరీగ్గ మేటుండగు సూతుండు శౌనకాదిమహామును

లకుదెలిపిన విధంబెట్టిదనిన వక్కాణించెదవినుండు॥

తో॥ నారదమునిలోకంబులుదిరుగుచు నానెము
గానొకనాడూ। కారుణ్యంబునభూమికివ
చ్చియుగనుగొనెమనుజులగోడూ॥

తా॥ నయగుణవిశారదుండగు నారదుండుసకలలోకంబులు సంచరించుచుండి యొకానొకదినమందు భూలోకంబునకు వేంచేసి సంతానము లేకపోవుటచేతను దారిద్ర్యముచేతను రోగపీడలచేతను మనుష్యులు బహువిధదుఃఖములనుభవించుటజూచి పశ్చాత్తాపంబునొంది॥

తో॥ పరోపకారముకన్నమిక్కిలిభాగ్యములే
దని తెలిసి। పరువడివైకుంఠంబునకేగుటపా
డియనుచు తాదలచీ।

క॥ పరహితముసేయునెవ్వడు । పరమహితుండగును భూతపంచకమునకుఁ । బరహితమె పరమధర్మము। పరహితునకు నెగురులేదు పర్వేందుముఖీ॥ తా॥ నిరంతరము పరులకెవ్వడు మేలుజేయుచున్నాడో అతడు పంచమహాభూతములకు మిక్కిలిస్నేహితుడగుచున్నాడు కాబట్టిపరులకుపకారముజేయుటయే మిక్కిలిధర్మముగాన సంతతము పరోపకారముజేయునట్టి మహానుభావునకెట్టి దుర్ఘటకార్యంబైనను నిరాటంకముగా నగుచున్నదను ఈశ్వరోక్తి దృష్టాంతముగా పూర్వకథయొకటిగలదు అదియెట్టిదనిన పూర్వమొకదేశమునం దుపకారియు మరియొకదేశమునం దపకారియునని ప్రఖ్యాతిబొందిన పురుషులిరువురుం గలరు వారిద్దఱునొకరినొకరు చూడవలెననితలచి స్వదేశములనుం

డిబయలుదేరి పోవుచుండిరి. అయితే నుపకారికపకారియు నపకారికుపకారియు సహజశత్రులుగాన వారినొకరునొక్కరుచూడవలసినంత యవసరమేమనిన॥ క ॥ తనమదికపటముగలిగిన । తనవలె నేకపటముండు తగజీవులకున్ । దనమదికపటమువిడిచిన । తనకెవ్వడుకపటిలేడు ధరలో వేమా। అనుపద్యానుసారముగా నుపకారికి లోకులందరు నుపకారులవలెను అపకారికిలోకులందరు నపకారులవలెను దోచుటసహజముగానయుపకారిఅపకారియెట్టివాడో యనియునపకారియుపాకారియెట్టివాడోననియు నాశ్చర్యచిత్తులైవారొకరినొకరుచూచుటకు బోయిపోయి మార్గమధ్యమందొకచోట వారిద్దరెదురుపడి యుభయులనామధేయంబు లొకరివల్లనొకరు తెలిసికొని మిక్కిలిసంతోషించి యిప్పుడుమనప్రయత్నములు సఫలతనొందినవని తలంచి వారిద్దరొకగ్రామంబుచేరి యందులో నపకారియుపకారినిజూచి నీవద్దనేమైన ద్రవ్యమున్నదాయని యడిగిన నతడునావద్ద నూరురూపాయీలున్నవనిచెప్పిన నపకారి నావద్దను నూరురూపాయీలున్నవి కానినీవద్దనున్నద్రవ్యము ముందుగాఖర్చుజేయుదమనిన నతడందుకుసమ్మతించి తనవద్దనున్న నూరురూపాయీలున్ను భోజనాదిక్రియలకు ఖర్చుపెట్టెను యిట్లుకొన్నిదినములలోపలనె యుపకారిద్రవ్యంబంతయు వ్రియమైనపిమ్మట నపకారియుపకారికి తెలియకుండా నొకరాత్రివేళలేచి చద్దిగట్టించుకొని వెళ్ళిపోయెను అంతటతెల్లవారినతోడనె యుపకారిలేచి యపకారినిగానక నతనిని వెతుకుచు బోవుచుండగా బహుదూరంబునడచి యలసియొ

కకోలనుకడగూర్చుండి యుపకారి ఆయన్నముతినుచుండెను అప్పుడుపకారి యుపకారికడ కేగి అయ్యా నాతో చెప్పక లేచి వచ్చుటధర్మమగునా యనిపలికి మార్గాయాసంబుచే నా కలి మిక్కుటముగా నగుచున్నందువలన నాకాయన్నము కొంచము బెట్టుమని ప్రార్థించెను అదివిని యుపకారిమన సులో విడునన్ను సాధారణముగా విడువనట్టు దోచుచున్న దిగాన వీని నేవిధముననైనా తనవెంటరాకుండా జేయవల యుననియోచించి ఓయీ నీవెవ్వడవు నీకుప్రసాదము బెట్టవ లసినదెందుకు నీకన్నులు రెండును తీసియిచ్చినపక్షమున నీ కన్నము బెట్టెదనని చెప్పె నప్పుడుపకారి చేయునదిలేక॥ శ్లో॥ విత్తాత్పుత్రః ప్రియం పుత్రాత్ । స్వపిండంచ తథా ప్రియం। ఇంద్రియాశ్చప్రియః ప్రాణాః ॥ తా ॥ విత్తమునకంటెపు త్రుడుప్రియుడు। పుత్రునికంటె శరీరముప్రియము శరీరము నకంటె ఇంద్రియంబులు ప్రియంబులు ఇంద్రియంబులకంటే ప్రాణంబులుప్రియంబులను శాస్త్రానుసారముగా అధికమైన క్షుధచే లేచిపోవనున్న ప్రాణములను నేత్రంబులిచ్చియైన నుకాపాడుకొనుట ధర్మమేననియెంచి తనరెండుకన్నులను తీసియిచ్చిన వాడన్నము బెట్టక నే యింతటితో పీడనివర్తించి నదనియెంచి చప్పుడుగాకుండ తప్పించుకొని స్వేచ్ఛగా వెళ్ళి పోయెను. అంతటనుపకారి రెంటికినిచెడ్డ రేవణరీతియయ్యె, నన్నుసామ్యముచొప్పున అన్నమును నేత్రములునుకూడ పో యినందుకు మిక్కిలివిలపించుచు నేమియుదోచక నక్కడ నేపడి పొరలుచుండగా నాసమీపవృక్షముమీదనున్న గండ భేరుండపక్షులు యీతనిదురవస్థజూచి దయవచ్చి దైవము

ను ప్రార్థించినందువలన దయామయుండగు భగవంతుండతనికి కన్నులనిచ్చి రక్షించెను అంతనాపక్షులు పిల్లలకుదెచ్చియుంచిన కొన్నిఫలంబు లతనికాహారంబుగానిచ్చిన నవి భక్షించి యాకొలనిలోని తేటనీరుద్రావి యాపక్షులను విం గులనుపంచిననవి తమమలముల నాతనిచే కిచ్చి పొమ్మనెను అప్పుడుపకారి యక్కడనుండిబయలుదేరి సాయంకాలమువరకు నొకపట్టణ సమీపమునకువచ్చి యక్కడనొకపాడుదేవాలయములో బరుండెను అంతలో నక్కడికొకనక్కయు పెద్దపులియుచేరి యీవేళ నీకేమియాహారముదొరికినదని పులియడిగిన జంబుకమిట్లనియె యీపట్టణపురాజునకు రాచపుండు బుట్టినందువలన వైద్యులాపుండునకు బలిగా మేకలను కోళ్ళనుచంపి పారవైచిన నవితినితృప్తినొంది తిననని చెప్పి నీకునేమియాహారము దొరికినదని మరలపులినడిగిననది నేనుబరున్నచోట నూరుచారువుల ధనమున్నందువలన నాకాకలికాదని చెప్పి కొంతసేపటికి నవిరెండునులేచి పోయెను అప్పుడాయుపకారి తిన్నగాలేచి ఆపట్టణపురాజుకడ కేగి నీరాచపుండు నేనుమాన్పెదనని చెప్పి యాపక్షుల మలముచే నాపుండుమాన్పెను అంతనారాజుమెచ్చి యుపకారికి తనకొమార్తెనిచ్చి వివాహముచేసి యర్ధరాజ్యంబొసంగిన నుపకారి సుఖముగా రాజ్యపరిపాలనము జేయుచుండెను ఇట్లు కొంతకాలము గడచినపిమ్మట నీసంగతియెట్లో అపకారివిని యోర్వంజాలక యేతీరుననైనా నుపకారిని భంగపెట్టవలెననితలచి యుపకారియున్న పట్టణమునకు వచ్చి వెలపలనుండి యుపకారికి యపకారివచ్చినాడని వ

గనమస్కారముచేసి లేచినిలుచుండి చేతులుజోడించుకొని యిట్లనివిన్నవించెను॥

తో॥ భూలోకంబునమానవులందఱు-భూరిదుఃఖ
ములచేతా।వాలాయముతపియించుచుండిరీ
వారలుసుగుణోపేతా॥

తో॥ ఏవ్రతమొనరించినదరిజేరుదు- రెల్లదుఃఖము
లనుండీ। భావుకముగబోధింపుముశ్రీమె-
హాపరహితనాతంద్రీ॥

వ॥ అఖిలాండకోటి బ్రహ్మాండనాయక యాదిమధ్యాంతరహిత శ్రీసత్యనారాయణమూర్తీ అవధరింపుము భూలోకంబునంగలమానవులు బహుమంది దారిద్ర్యంబుచేతనువ్యాధులచేతను సంతానహీనతమొదలగు అనేకకారణంబులచేత బహువిధదుఃఖంబు లనుభవించుచున్నారు గావున ఏవ్రతంబాచరించిన వారలదుఃఖంబులుబోవునో యోచించియాజ్ఞాపింపుమనవిని భగవంతుండిట్లనియె॥

జంఝూటిరాగం - ఆదితాళం.

సత్యనారాయణ। స్వామివ్రతంబొక । టత్యుత్కృష్టం। బైనదిగలదు॥ సత్యనా॥ అన్నిలోకముల। యందిప్పుడుజేయుచున్నవ్రతంబుల। కన్నిటికధికము॥ సత్యనారా ॥ భూరిదుఃఖముల। పోంకంబడచియు। కోరికలెల్లను। కొనసాగించును॥ సత్యనా॥ భక్తితోడత। ప్పకనొనరించిన। భుక్తిముక్తులను। పొందుగగల్గును॥ సత్యనా॥

వ॥ ఈప్రకారము భగవంతుండు సకలదుఃఖంబులంబోద్రోలి సకలకోర్కెలుకొనసాగించునది సత్యనారాయణవ్ర

తంబునకంటె నధికంబగువ్రతంబు భూమిలో మఱియొక్క-
టలేదని యాజ్ఞాపించినవిని నారదుండిట్లనియె॥

తో॥ ఏవిధమునజేయగవలెనీవ్రత-మెవ్వరైనపూ
ర్వమునూ। భావుకముగనాచరించియుపొం
దిరె-బహుళమైనసౌఖ్యమునూ॥

తో॥ ఏకాలంబుననెక్కడనావ్రత-మేర్పడజేయగ
వలెనూ।శ్రీకమలానాయకవిశదంబుగ-జెప్పు
మునాకన్నియునూ॥

తో॥ అనివివిధముననారదుడడిగిన-సచ్చ్యుతుండా
నందించి। కనిబడివినుమనినుడువదొడంగెను
భావములోపలనెంచి।

వ॥ ఈప్రకారము సత్యనారాయణవ్రతము ఏకాలంబు
న నెవ్విధంబున నాచరింపవలయునో పూర్వమీవ్రత మెవ్వ
రెవ్వరాచరించిరో సవిస్తరముగా నానతీయవలయునని
నారదుండడిగిన భగవంతుం డిట్లనియె॥

సీ॥ నారదవినుసత్యనారాయణవ్రతం బఖిలదుఃఖం
బులనడచిభూరి। సుఖమునైశ్వర్యంబుసుతులనొసంగును గా
ననీవ్రతముసంక్రాంతిముఖ్య। పుణ్యకాలంబులపర్వదేశంబు
ల విమలప్రదోషకాలముననరటి। పండ్లుగోధుమపిండిపంచ
దారయునావు పాలునెయ్యియుగూర్చిబాగుగాను। స్వామి
కినివేదనముజేసిసత్యదేవు। కథవినియుబంధుమిత్రులపృథివి
సురల। భక్ష్యభోజ్యములనుతృప్తిపరచిస్వామి। కారగింపై
నద్రవ్యంబునందునొక్క। భాగముభుజింపవలెతాను భక్ష్య
ముగను॥

తా॥ మునీంద్రా నాచే జెప్పంబడిన, సత్యనారాయణవ్రతంబు వ్యసనశాంతియును సుఖసమృద్ధియు పుత్రాభివృద్ధియు ధనధాన్యసంపత్తియు సర్వకార్యజయంబును గలుగజేయునుగాన నివ్రతంబున కిదిఫలంబని యెరుగవలయు నొకానొకమాసంబున నొకానొక పుణ్యక్షేత్రంబున మానవుండు భక్తిశ్రద్ధాగరిష్ఠుండై ప్రదోషకాలము నందనుష్ఠించి ప్రార్థించవలయు నాసమయంబున బ్రాహ్మణమిత్ర బంధుజనపరివేష్టితుండై కదళీఫలఘృత క్షీరగోధుమపిష్టశర్కరా గుడమిశ్రితంబునగు నైవేద్యంబు భక్తిచేనిడి యనంతరము భూసురులను తాంబూలాదులచే తృప్తులంజేసి తదనంతరము పుత్రమిత్ర కళత్రాదులతో తత్సత్యనారాయణవ్రత కథాశ్రవణపారాయణంబుచేసి పదంపడి బంధుజన బ్రాహ్మణాన్నసదానంబుజేసి వ్రతేశ్వరనివేదిత భక్ష్యభోజ్యాదుల ప్రసాదాంశంబు తానుభుజియించి యాపిమ్మట॥

తో॥ ఆనారాయణనామస్మరణం - బారుధిగజే
యుచునూ। మానుగనాటలపాటలతోడను
మందిరమున కేగియునూ॥

తో॥ ఇటువలెజేసినమానవులకుభువి - నిష్టార్థం
బులుగలుగూ। పటుతరదుఃఖములెల్లనశించి
యు - పాపంబులుకడదొలగూ॥

వ॥ ఇట్లు సత్యనారాయణస్మరణ పూర్వకంబుగా నృత్యగీతాదిసకలవాద్యంబులతో మందిరమునకు బోవుచుగా జేరవలయు నిట్టులజేసిన మానవులభీష్టసిద్ధి గలుగంగలదు మరియు విశేషించి కలియుగమునందు ఈసత్యనారాయణ

వ్రతఫలసిద్ధికై లఘూపాయంబని భగవంతుండు భాగవతశిఖామణియగు నారదమునీంద్రున కెరింగించెనని సూతుండు శౌనకాదులకు వక్కాణించెను. శ్రీమద్రమారమణగోవిందో హరి॥

ఝంఝూటిరాగం - ఆదితాళం.

శ్రీవనితాధిప శ్రితజనపోషక పావనచరితా పరమదయాళో॥ శ్రీవని॥ పరమపురుషభవ - బంధవిమోచన కరిరాజార్చిత - గరుడగమనహరి॥ శ్రీవనితా॥ కామజనక నను- కారియబట్టక - ప్రేమతో బ్రోవుము - పామరుడను నే॥ శ్రీవని॥ బాగుగసందడే నాగదాసనుత - యోగివరదభవ - సాగరతారణ॥ శ్రీవనితా॥

ప్రథమాధ్యాయము సంపూర్ణము.

ద్వితీయాధ్యాయ ప్రారంభము.

గీ॥ భూరివిజ్ఞానవిదులగు నారదాది। నిర్మలాత్ములకైన వర్ణింపరాని। హరికథామృతపానంబునందు నిసిసి। యెల్లనచు పాడెదవెట్టి గొల్లడనఘా॥ తా॥ ఓ సూతమహారాజశేఖరా! అధికవిజ్ఞాన సంపన్నులగు నారదుడు మొదలగు పరిశుద్ధచిత్తులకైనను హరికథయొక్క మాహాత్మ్యమిట్టిదని నిర్ణయింప శక్యముగాకనుండగా నిట్టిహరికథయను అమృతము త్రాగుటకు విసికిపోయి యిక నాకుచాలునని వచించువాడెవ్వడో వాడు వెట్టిగొల్లవాడుగాని వేరొండుగాదు-గావున హరికథవినుటయందు నాకు తృప్తి లేదు కాబట్టి త

రువాతవృత్తాంతంబుజెప్పుమని శౌనకాదులడిగిన సూతపౌ
రాణికుండిట్లనియె॥

తో॥ కాశీపురమునబ్రాహ్మణుడొక్కఁడు- గలడ
తిదారిద్ర్యుండూ। లేశమైననైహికసౌఖ్యం
బులు - లేకనుండెనాతండూ॥

తో॥ ఆవిప్రునిపైభగవంతుఁసకుద - యారసంబు
బాడమినను। భావుకముగనొకవృద్ధభూ
సురుని పగిదివచ్చియిట్లనెనూ॥

తో॥ ఓవిప్రోత్తమ మిక్కిలివెతచే నున్నవానివిధ
మునను। నీవుదోచుచున్నాఁడవెందుకో -
నిజముగజెప్పుమనినను॥

వ॥ పూర్వముకాశీపట్టణములో విశేషదరిద్రుఁడగు నొ
కభూసురుండు క్షుత్పిపాసలచే మిగులవగబొంది ప్రతిదిన
ముసంచరించుచుండ నీబిదబ్రాహ్మణునిజూచి కరుణించి పు
రుషోత్తముండు కృపాసముద్రుడుగాన కపటవృద్ధబ్రాహ్మ
ణరూపంబున నాతనికిప్రసన్నుండై యోవిప్రోత్తమా నీవె
ప్పుడవు మెచ్చటనుండి యెచ్చటికిబోవుచున్నావు నీముఖవై
వర్ణ్యముజూడ నీవుమిగుల కొండలపడుచున్నట్టుగాన్పించె
డిని నీసవిస్తారంబునాకు తేటపరచుమనవుడు నాముదుసలి
హారుండిట్లని జెప్పనారంభించె॥

తో॥ అయ్యాయేమనిచెప్పుదుపట్టణ-మంతయుదిరి
గినగానీ। బియ్యంబొకశేరైననుజిక్కవు -
పేదరికము చలమూనీ॥

తో॥ నన్నుబట్టిబాధించుచునున్నది- నాతండ్రీదయ
యుంచీ। పన్నుగదెల్పుముదారిద్ర్యంబును-
బాయుతెరవుయోచించీ॥

తో॥ అనియివ్విధమునబ్రాహ్మణుడాడిన- యార్త
వాక్యములువినియూ। పనిబడియిట్లనికృత్రి
మవిప్రుడు - పలుకదొడంగెనుమరియూ॥

వ॥ స్వామినేనుదుస్సహమగు దారిద్ర్యముచే మిగులద
స్సిభిక్షార్థమిల్లిల్లుద్రిమ్మరియు పుడిసెరుబియ్యము సగాదో
రుకుట మిగులదుర్లభముగా నున్నయదిగాన యిట్టిదరిద్రని
రసనంబును మోక్షకారణంబునునగు గార్యంబునాకు గృప
జేయుమాయని పెక్కు-దెరంగుల ప్రార్థింప నాకృత్రిమవి
ప్రుండు ఆవృద్ధబ్రాహ్మణుని - కిట్లనిచెప్పందొడంగె॥

మలయమారుతరాగం-అటతాళం.

బ్రాహ్మణోత్తమా।బాగుగానువినుము॥ బ్రా॥ బ్రహ్మకై
నగాని- బలుకవశముగాదు॥ బ్రా॥ సత్యనారాయణా-స్వా
మిభాగ్యమిచ్చు సత్యమంచునమ్మి। సల్పుతద్వ్రతంబు॥బ్రా
హ్మ॥ శాంతిదాంతకీర్తి। చాలగల్గుమాయా। భ్రాంతిబాసి
పోవు- బ్రహ్మబోధమబ్బు॥ బ్రా॥ రోగబాధలెల్ల- రూఢిగా
నుదొల్గు। భోగముక్తులెన్న- పొందుగానుగల్గు॥బ్రాహ్మ॥

తో॥ అనియివ్విధమునవ్రతవిధిదెల్పియు నంతర్హి
తుడైచనెనూ। పనిబడవ్రతమొనరింపుమటం
చును- పారుసితో జెప్పయునూ॥

తా॥ ఓవిప్రపుంగవా భక్తిశ్రద్ధధ్యానగరిష్ఠుండవై వినుము సత్యనారాయణుండను పేరుగల విష్ణువు సకలవాంఛి

తార్థంబుల నొసంగువాడు కావున మనుష్యుండా సత్యనారాయణవ్రతం బాచరింపవలయు నయ్యది నైహికాముష్మికంబును దేహసౌఖ్యంబును కీర్తిప్రదంబును నగునని యద్దానిననుష్ఠింపవలసిన విధాయకంబుల నెఱిగించి కృతకమహాసురుండగు సత్యనారాయణుం డంతర్హితుండయ్యె.

ద్విపద॥ అంతనావిప్రుండు హరికటాక్షమున । చింతలెల్లనుబాసి శీఘ్రంబుగాను । సత్యనారాయణస్వామివ్రతంబు । సత్యంబుగాఁ జేయ సనుకట్టి నాఁటి । రాత్రియంతయును నిద్ర-రాకచిత్తమున। ధాత్రీసురుడు చాల తపియించుచుండి। వేకువఝామున వేడ్కతో లేచి। యాకాలకృత్యంబులన్నియు దీర్చి । వ్రతముజేయుటకును వలయుద్రవ్యంబు। వెతుకనారంభింప విష్ణునికృపను । ధనమధికంబుగా తనకులభింప। గనివిప్రుడానందకలితుండై వేగ । సత్యనారాయణస్వామి వ్రతంబు । నత్యంతనిర్మలం బగుభక్తితోడ । సలుపతన్మహిమచే- సకలదుఃఖములు। తొలగి సర్వైశ్వర్య - ధుర్యుడై యుండె। నది మొదలా ద్విజుండధికధనంబు । వదలియు జేసె తద్వ్రతముదలంప । ప్రతిమాసమును మహాభక్తితో పరమ । గతి బొందెనొకకొంత కాలంబునకును । గానయీవ్రతమెంత కమహాత్మ్యమైన । గా, దొనర్చిన కలుషముల్ బోయి। ఘనమైనసంపదల్ గలుగు ధరిత్రి । నని నారదునకు శ్రీ హరి చెప్పె ననుచు। మునసి సూతుడు సర్వ మునుశౌనకాది । మునులకు నెఱిగించె ముఖ్యంబుగాను॥

ఆ॥ అంత నావృద్ధభూసురుండు నాముదుసలిపారుని వేసంబునొందివచ్చిన లచ్చిమగనిచే నుపదేశింపంబడిన వ్ర

తముఁజేయుసనుకట్టి యారాత్రినిదురను సగావదిలి యేకా
గ్రచిత్తుండై ప్రాతఃకాలంబున లేచి యావ్రతంబునిరాతంక
మ్ముగా జరుగఁగ బంధులకు వలయుద్రవ్యమాజింపఁ జనిబూ
స్వదైవానుగ్రహంబున నాతనికినధికద్రవ్యము సంప్రాప్తంబ
య్యె నంతనాతండు కుటుంబబంధుజన సమేతుండై సత్య
నారాయణవ్రతంబు సమగ్రంబుగా నిర్వర్తించితద్వ్రతమా
హాత్మ్యంబుచే సమస్తదుఃఖదరిద్రనివారణుండై యఖిలైశ్వ
ర్యయుక్తుండాయెను అదిమొదలాబ్రాహ్మణుండు ప్రతిమా
సంబును సత్యనారాయణవ్రతముసల్పి సర్వపాపవిముక్తుం
డై దుర్లభంబగు మోక్షపదవింజెందె గాన యెవఁడయినం జే
మానవుం డీవ్రతంబాచరించునో అట్టివాఁడు సకలదుఃఖంబు
లం దొలంగ సర్వసుఖంబులం బొందునని దేవదేవుండగు శ్రీ
మన్నారాయణమూర్తి దేవర్షియైన నారదునకుఁ జెప్పె ని
ట్లా భగవంతునిచే జెప్పబడినదానిని మహామునులారా మీకు
నెవచించితినని అయితే॥ గీ॥ తొలుగడుపులోన దొడ్డవా
డుండంగ। కుంభాలఁబోతురుగఁ క్ష్యకడను। రాళ్లు దేవుండ్లై
తెరాసులుద్రిమింగవా। విశ్వవాఖిరాను విసరనేమా॥ అని
యుండ॥ శ్లో॥ తీర్థాణితోయరూపాణి। దేవాఃపాషాణ
మృణ్మయాః। యోగినోనప్రపద్యంతి। ఆత్మధ్యానపరాయ
ణా॥ అనియును శాస్త్రములు ఘోషింపుచుండఁగా సత్యనా
రాయణవిగ్రహమును పూజించవలయుననుటకు కారణం
బేమనిన॥ శ్లో॥ విష్ణోరర్చావతారేషు। లోహభావం కరోతి
యః। యోగురౌమానుషంభావం। ఉభౌనరకపాతినౌ॥ అ
నగా సర్చావతారముల యందు (విగ్రహారాధనయందు)

లోహభావము సేయువాడును గురునియందు మానుషభావము సేయువాడను వీరిద్దరుతప్పక పాపులైనరకమనుభవించెదరని బ్రహ్మాండపురాణమునందు వ్రాయబడి యున్నది. కొందఱికీలాగుననే విభూతినామములయందును అనుమానముదోచుచుండునుగాన దానినిగురించి యాలోచింపగా- సృష్టిస్థితిలయకారణుండగు భగవంతుడు జీవులతరుణోపాయమునకుగా ననుగ్రహించిన వేదశాస్త్రాగమపురాణములయందనేకమార్గము లుదాహరింపబడి యున్నవి ఆమార్గములలో భగవంతుని చిహ్నమును ధరించుటయొకటియై యున్నది యిదిజ్ఞానులందరిచే బాగడబడిన యార్యమతములో మనమును జేరియున్నామనుట కొకగుర్తుగా సూచించుచున్నది ఆచిహ్నము వేదాగమపురాణములయందు విభూతి నియు తిరుమణియనియు చెప్పబడియున్నది మరియు మృచ్ఛిలాదారుతామ్రాది ప్రతిమలయందంబికిని యీశ్వరబుద్ధియే కాని ప్రతిమాదిబుద్ధి సర్వాత్మనాలేదు వాటియందు ప్రతిమాదిబుద్ధిగలిగి యీశ్వరబుద్ధి లేకపోయి నట్లాయనా గోపురప్రాకర మంటపాదులకున్ను పూజాభిషేకములకొరకున్ను లక్షాంతరద్రవ్య వ్యయమునేల జేయుదురు అట్లు ఖర్చుచేయరుగదా. జేయుచున్నారుగనుక నాప్రతిమాదులయం దీశ్వరబుద్ధి రావచ్చును అనాత్మస్వరూపమైన ప్రతిమాదులయం దీశ్వరబుద్ధి రావచ్చునాయనిన రావచ్చును మిక్కిలిహేయమైన దేహేంద్రియాది సంఘాతమె నేనను వానికే ఆప్రతిమాదులయం దీశ్వరత్వబుద్ధి రావచ్చును గనుక యీశ్వరుడే ప్రతిమాదులయందు షడ్రసోపయుక్తము

గా భోజనముజేయుట ముఖ్యమేమైనను దారిద్ర్యాదిదో
షంబులచే సట్లులభించనివారు పస్తుపడియుండి చావక వేళ
కుదొరికిన గంజో కసుగో త్రాగి తృప్తినొందినట్లు నిరాకా
రోపాసనయందు నధికారులైనవారలకు శ్రీమూర్తుల నుపా
సింపవలయు ననియు ఆశ్రీమూర్త్యుపాసనయందు నధికా
రులైనవారలకు రామకృష్ణాద్యవతారములలోనగు నని
యుపాసించ వలయుననియును ఆయవతారములయొక్క
యుపాసనయందు నధికారులైనవారలకు ఆయవతారసూ
చకములైన తామ్రాదిప్రతిమాదుల నుపాసింపవలయునని
యుం శాస్త్రములుజెప్పుచున్నవి గాను॥ జ్ఞానిత్వె త్రైలోక్య
దుర్లభం। అనుప్రమాణానుసారముగా మనోనిగ్రహముగ
లమహానుభావులొకానొకరు ప్రతిమార్చనతో ప్రయోజ
నములేదనిచెప్పిన మాటలువిని యిప్పుడీభూమిలో దేహాభి
మానమునశింపని పామరులు సహితముకొందఱు॥ గీ॥మచ్చ
పులినిజూచి మురులుకొనియానక్క। కచ్చుకచ్చులంబడగా
ల్చుకొనియె। పుచ్చిచచ్చెగాని పులిరూపురాదాయె॥ విశ్వ
దాభిరామ వినరవేమ॥ అనుపద్యానుసారముగా విగ్రహ
ములను పూజింపనక్కరలేదనిచెప్పి యుభయభ్రష్టులగుచు
న్నారు మరియు విగ్రహార్చనయందుగల మహామహిమ తెలి
యజాలక విగ్రహార్చనతో ప్రయోజనములేదని చెప్పెడివా
రిస్థితియేలాగున యున్నదనిన॥ ఒకగ్రామమునందలి పురస్వా
త్ములందఱొకభక్తునిచే హరికథజేయించుచుండ నాగ్రామ
మునందలి గొల్లదొకతె పతిపోలమునుండి వచ్చినతోడుత
నే స్నానముజేయించి భోజనంబిడి వివేకముగలదగుటచే

భర్తనుజూచి నాయకా భగవచ్చింతనలేక యెల్లప్పుడును సారాపేక్షయుండున్న వాడవుగాన నేటిదినమాబజారున హరికథ సేయుచున్నారు కొంతసేపు అక్కడకి వెళ్లి కథవి నరాదాయనిన మూర్ఖుండగు నాగొల్లండను భార్యంజూచి నేనూరకేగూర్చున్న నిద్రవచ్చును జొన్నగుగ్గిళ్లుకొన్నిబెట్టితి వా యనిన మూఢుడు నిద్రవచ్చెదనన గుణవంతురాలగు నా గరితయటులగావింపవాడా హరికథ సేయుచు తావునకుంజని రెండుమూడు బొక్కులతో జొన్నగుగ్గిళ్లు తుదముట్టించేసి యొకస్థంభము గోడక్రింద కూలబడిబరుచుకొని వెల్లికిలనోరు తె రుచుకొనిబరుండ నడురేయునిద్రా మదరుస్సై మహాశీతములు రెండు ఘోరముగా వీచుటచే యప్పటమంటిగడ్డ యొకట జారి పిశినోటంబడ తూత్తూత్తూయని దులపరించుకొనుచు లేచి చూచుపరకా హరికథ సేయునాతడు॥

రాగం- నాదనామక్రియ - అటతాళం.

హరి॥ మరచితివానోటమన్నా! కాలయముడు బట్టుక
నిన్నుమెత్తగదన్నా॥

అనిపాడుచుండ గొల్లండదివిని ఛీపాడుహరికథనోట్లో మన్నే హరికథలోమన్నే యెక్కడచూచినా మన్నుమన్నా గాయున్నదని యింటికిబోయి భార్యనుజూచి ఛీపాడుముం డా హరికథయంటే చూడబోతిని అంతా మన్నుమన్నుగా నున్నదనిపలికి కొట్టబోయినాడట అటువలెనే విగ్రహార్చన లోనిమహిమ తెలియక అందులోనేమున్నదని చెప్పుచుందు రుగాని వారిమాటలాదరణీయములుగావు అటయితే దేహా భిమానము పరిత్యజించిన మహానుభావులుకూడ కొందఱవి

గ్రహార్చన జేయుచున్నారుగదా అట్లు జేయుటకు నిమిత్తమే మనినః॥శ్లో॥ యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదేవేతరో జనః । స యత్ప్రమాణంకురుతే లోక స్తదనువర్తతే॥ శ్రేష్ఠుడగువాడే కార్యము జేయునో యితరులందరు నదియే సేయుచున్నార ను గీతాశాస్త్రానుసారముగా మహానుభావులు సహితము లోకరక్షణార్థం విగ్రహార్చన జేయుచుందు రింతియె కాని వే రొండుగాదు కాబట్టి సత్యనారాయణస్వామి విగ్రహము నుపూజించినందువల్ల దోషంబు లేదు॥

గీ॥ అపలసూతునితో శౌనకాదులనిరి । పూర్వమా బ్రాహ్మణుని చేతబోధవడసి। యీవ్రతం బెవ్వరొనరించిరంపుగాను। బలుకుమన సూతుడిట్లని పలుకదొడగె॥

వ॥ శౌనకాదిమహామునులు సూతునినుద్దేశించి పౌరాణికోత్తమా మున్ను దరిద్రంబు చేనవస్థపడిన బ్రాహ్మణుండానతిచ్చిన ప్రకారంబాకర్ణించి భూమియందు మరెవ్వరీ సత్యనారాయణవ్రతం బాచరించిరి వివరింపుమాయని మునికులలలాముండగు సూతుని బృచ్ఛ జేయ నాతండు ప్రమోదభరితుండై చెప్పుచున్నాడు॥

తో॥ ఆవిప్రుడు బంధులతో నీవ్రత-మాచరించు సమ
యమునా।వావిరికట్టియలధికముగాగొని-వ
చ్చెనొకడు శీఘ్రమునా॥

తో॥ అరుగుమీదకట్టెల మోపడతృ-ష్ణాధికమైనం
దుననూ।పరువడిలోనికిజనియావిప్రుని- పా
దములకుమ్రొక్కి-యునూ॥

తో॥ స్వామీమీరొనరించెడి యీవ్రత - సరణియె

ట్టులెందుననూ । ఏమిఫలంబొనగూడునుస
ర్వం-బెరిగింపుము నాక నేనూ॥

వ॥ ఓమునులారా యీవ్రతంబాచరించిన బ్రాహ్మణుం
డు విభవానుసారముగా బంధుమిత్రకుటుంబములతో నీవ్ర
తంబాచరింప నుద్యుక్తుడైన కాలంబున నొకకట్టియలమ్మువా
డు బ్రాహ్మణునిగృహవేదికపై తనకట్టెలమోపునుదించి పి
పాసార్తిడై తద్గృహంబులోనికేంజని యాపృథ్వీసురునిం
గాంచి దండములుబెట్టి స్వామీ మీచేజరిపింపంబడు వ్రతం
బెయ్యది దానినిర్వర్తించినవారికి గలుగుఫలంబెద్ది నాకుంగృ
పచేయానతిమ్మనవుడా కాష్టవిక్రయునకు నాతిప్రసన్నుం
డిట్లని చెప్పందొడంగె॥

ముఖారిరాగం-అటతాళం.

సత్యనారాయణవ్రతంబిది। చక్కగా గనుగొనుమునీవిక
నిత్యముగా। తన్మహా। త్మ్యముగా॥ సత్యనా॥ అన్నిబాధలుదొలు
గునీవ్రత। మాచరించినవారికెప్పుడు। పన్నుగా । భువిలో।
నెన్నగా॥ సత్యనా॥ బుద్ధిలోచర్చింపధనసం । భోగములు
ప్రాప్తింపునిదియుప్ర। బుద్ధముగా। యనుభవసిద్ధముగా॥ సత్య
నారా॥ కాష్టవిక్రయువినుము నేబడు । కష్టములుకడదొల్గనీ
వ్రత। నిష్ఠచే। మతిసం। తుష్టిచే॥ సత్య॥

వ॥ ఓయీయీవ్రతంబునకు సత్యనారాయణవ్రతంబను
యభిధానంబనిపెద్దలందురు దీనినాచరించినవారికి సర్వాభీ
ష్టములిచ్చు దరిద్రంబుబాయు నిదియనుభవసిద్ధంబు ఇందుల
కుసందియంబులేదని మందలించుటకు తార్కాణమొకట్టి
గలదు వినుమువక్కాణించె [illegible]

అనుభవించి పరితపించుచు భిక్షాటనంబునఁ గుడుచుచుండ నక
స్మాత్తుగా నొకవృద్ధబ్రాహ్మణుండు సన్నిధింజేరఁగొని-నా
దుర్దశనారసి తన్నువారకంబుగ నీవ్రతంబుపదేశించె తదుప
దేశంబున నేనొనర్చికృతార్థుండనైతినని చెప్పినవిని॥

గీ॥ కాష్ఠవిక్రయుండుకడుమోదమొందియా। ద్విజుడుజె
ప్పినట్లు తెగువతోడ। వ్రతముజేయదలచివారిపానముజేసి। త
నదుగేహమునకుదడయకేగె॥

వ॥ ఆకట్టియలమ్మువాడంతయుసంతసిల్లి తదుక్తప్రకా
రంబునతానుంజేయతలపోసి నీరుద్రావి యన్నంబుభోంచేసి
తనయూరికింబోయి॥

తో॥ దైవముపైభారంబిడికట్టెలు-తానమ్మిననాది
నమూ। పావనమగుధనమిబ్బడిదొరికెను- భ
గవత్కృపచేనిజమూ॥

తో॥ దారువిక్రయుడుసంతోషంబున- తనబాంధ
వులతోగూడి। సారమైనయీవ్రతమొనరించి
యు-సధనుడాయెవెతవీడి॥

తో॥ కడపటహరిలోకంబునకేగియు - ఘనసుఖ
మొందెనుగానా। పుడమిసత్యనారాయణవ్ర
తము-బొగడజనులతరమౌనా॥

వ॥ ఆకాష్ఠవిక్రయుడు తనజీవితాధారంబగు కట్టెల
వ్యాపారంబుచే విశేషద్రవ్యమార్జించి యీసత్యనారాయ
ణవ్రతమును కుటుంబబంధుహితసమేతంబుగా నాచరించి
తద్వ్రతమాహాత్మ్యంబునే అష్టైశ్వర్యములనుభవించుచుసు
ఖంబుగానుండి యంతంబున విష్ణులోకంబుజెందె॥

ధన్యాసిరాగం - జంపెతాళం.

స్వామినన్నుబ్రోవరా। భవ। సాగరమెడలించి। సత్య
నారాయణ॥ స్వామి॥ కామాంధకారంబులో। బడి। నే
మాత్రమైనని। న్నెరుగజాలరుమది॥ స్వామి॥ తాపత్రయము
బాపియూ। నన్ను। దరిజేర్చు వేగమె। దైవశిఖామణి॥
స్వా॥ పరమాత్మపురుషోత్తమా। యూ। ధరణీసండడెనాగ
దాసామానసవాస॥ స్వామి॥

శ్రీమద్రమారమణగోవిందోహరిః.

ద్వితీయాధ్యాయము - సంపూర్ణము.

తృతీయాధ్యాయకథాప్రారంభః.

ఉ॥ అన్యకథానులాపము లహర్నిశమున్వినునట్టిసత్క్రి
యా। శూన్యములైనకర్ణముల సూరిజనస్తుతసర్వలోకసం।
న్మాన్యములైతనర్చుహరి మంగళదివ్యకథామృతంబు సా। జ
న్యతగ్రోలుమయ్యబుధ సత్తమయేవివరించిచెప్పెదన్॥

తా॥ ఇతరకథలు రాత్రింబగళ్లువినుటవలన మంచిపనిలే
నట్టిచెవులచేత బండితులచేకొనియాడబడిన యోనారదా
సమస్తలోకములచేత నాదరింపబడి ప్రకాశించుచున్నవిష్ణు
మూర్తియొక్క శుభమైన అప్రాకృతమైనకథయను అమృత
మును మంచిగాత్రాగుమయ్యా అని తొలి బ్రహ్మదేవుడు నార
దునకెరిగించెనని సూతుండు శౌనకాదిమహామునులకుజెప్పి
మరియునిట్లనియె॥

తే॥ తొల్లియుల్కాముఖుడను రాజేంద్రుడు-దొడ్డ
గుణాఢ్యుడుగలడూ। కల్లలుబలుకనినిర్మల

చిత్తుడు కనుగొనఘువిలోనొకడు॥

తో॥ దాయుక్తముగా రాజేంద్రుడు- తన్నుజ
నులునుతియింపా । చారునదీతీరంబున కేగి
యు- సత్యవ్రతమొనరింపా॥

వ॥ తొల్లి జితేంద్రియుండును సత్యభాషణుండును సాధుజన పూజానిరతుండును నైన ఉల్క-ముఖుండను పేరుగల రాజశ్రేష్ఠుడొకడు గలడు అతండు ప్రతిదినంబు దేవాలయమునకుబోవుచు బ్రాహ్మణుల కతివినయంబుతో వాంఛితార్థంబులనొసంగుచు విశేషముగ్ధరాలును పతివ్రతయునగు నిజపత్నీసహితుండై నదీతీరంబున నీసత్యనారాయణవ్రతంబునారంభించి చేయుచుండెను. అయితే లోకమునందుగల స్త్రీలలో పతివ్రతలనియు వ్యభిచారిణులనియు రెండువిధములు. వారిలో పతివ్రతకును వ్యభిచారిణికినిగల భేదమేవినగా॥

నాదనామక్రియరాగం - ఆదితాళం.

తో॥ ప్రాణనాయకుని దైవంబుగనూ-భావించును
సంసారి।జాణతనంబునజారునికై ప్రియుజం
పజూచువ్యభిచారి॥

కలిమిలేమిని సమముగాను కాపురముజేయు నుత్తమురాలు । ధనములేనియెడ జగడముజేసును ధవునితోడమధ్యమురాలు॥

నాదనామక్రియరాగం - ఆదితాళం.

పతివ్రతరాలై పతినిస్వామిగా - భావించినదే యాపుదీ । పతిమాటకు నడ్డంబాడినయది పనికిరాని వెఱ్ఱిగాడదీ॥

శ్చాగావించునట్లు గావించినతోడనే నీవు శాపవిముక్తవై యెప్పటివలె స్త్రీరూపంబునొందగలవని యనుగ్రహించిన నాచండిపాషాణమై బహుకాలంబు శ్రమనొంది. తరువాత అర్జునుని హస్తస్పర్శచే స్త్రీయై మరలభర్తకడకేతెంచిన నుద్దాలకుండు తాను జేసిన వెనక రోతలదలంచి మునివరుండు సన్యాసంబుగైకొనిన చండియుండయు ముత్తైదువయుగాక చెడిపోయెఁ గావున ఉల్కాముఖునిభార్య మహాపతివ్రతగాని చండివంటిదిగాదు సుండీ॥

తో॥ అచ్చటకొక సాధువనే వైశ్యుం-డరుగుదెంచి
యిట్లనెనూ । సచ్చరిత్ర చెప్పుము వ్రతముల
లో-సారంబేదో ధరనూ॥

తో॥ నావృపునారాజేంద్రుండట్లనె-నారాయణు
నకు మ్రొక్కి । పావనమగు సద్వ్రత మెఱిగిం
చెద బాగుగ వినుమనె నొక్కి॥

అ॥ ఈప్రకారముల్కాముఖుండు వ్రతంబాచరించుచుండ నచ్చోటకొకసాధువను నొకవైశ్యుండు బేరమునిమిత్తము విశేషధనసహితుండై వచ్చి యానదీతీరంబున నోడనిలిపి రాజుయొక్కసమీపమునకువచ్చి వినయపురస్సరముగా నొక ప్రశ్నజేసెను రాజా లోకమునబ్రాయికంబుగా నాచరింపబడు వ్రతమాహాత్మ్యంబులను నీవుపెద్దలచేనెరింగినవాడవగుటవలన నట్టివ్రతములలోనుత్తమంబగు వ్రతంబెయ్యదియో నేవినంగోరెదనని పెక్కుతెరంగులబ్రార్థింప నాభూపాలుండుకృపాతరంగితహృదయుండై యాకోమటినుద్దేశించి చెప్పుచున్నాడు॥

శుద్ధసావేరి రాగం ఆదితాళం.

మంచివ్రతమునూ। వినుమిదుగో చెప్పెద। మంచివ్రతము
నూ॥ చంచలంబులేక నీవు। సాధునామధేయ వినుప్ర। పంచ
మందుగల వ్రతములనెంచి యందులోన లెస్స॥ మంచివ్ర॥ ధ్యే
యమైన సత్యనా। రాయణవ్రతంబుకంటె। చేయదగలబోయు
గలే। దెక్కుడైన సద్వ్రతంబు॥ మంచి॥ నేను సుతులు లేకయీ
వ్రత। మాని సేయుచున్నవాడ। గానసీకు గావలసిన। గ్రకో
నుమో వైశ్యశేఖర॥ మంచివ్రతమునూ॥

తా॥ ఓసాధూ యీలోకంబున నాచరింపబడు వ్రతంబులలో నుత్తమంబగు వ్రతంబు సత్యనారాయణవ్రతంబని యార్యులు వక్కాణింపవిని సంతానార్థినై నేను అనంతకల్యాణగుణంబులను దివ్యమంగళవిగ్రహంబును సర్వవ్యాపియునైన విష్ణుమూర్తి పూజయను నీవ్రతంబు స్వకుటుంబయుక్తుండనై యాచరించుచున్నానని చెప్పెను॥

తే॥ ఆమాటలువిని పల్కెను వైశ్యుం డయ్యా సత్య
ముగానూ। శ్రీమన్నారాయణ సద్వ్రతవిధి-జె
ప్పుము సల్పెద నేనూ॥

తా॥ అంతట నావైశ్యుండు మిగుల భక్తిగలవాడై భూపాలగ్రామణీ మీరెద్దానిగోరి యీవ్రతంబాచరించుచున్నారో అది నాకు సవిస్తరంబగుటవలన నుపదేశింపవలయునని ప్రార్థించిన వల్లెయని॥

క॥ నావుడు రాజవరేణ్యుం। డావ్రతవిధి దెలియజేయన
ధికానందం। బావైశ్యోత్తముడొందియు। నే వ్రతమొనరింతు
సంతు నిజమయ్యెడిచో॥

తా॥ ఆ ద్విజవరేణ్యుం డామంత్రరాజంబు ఆసాధువునకు
క్రమంబుగానుపదేశించె తదనంతర మావిట్టులచంద్రుండ
గుసాధువు కుతుకభరితుండై॥

ద్విపద॥ అనిపల్కి-యాసాధు వటుబయల్వెడలి- జనిస్వ
గేహముజేరిసతితోడసత్య- దేవుసవ్రతవిధిదెల్పిసాంగముగ-
నీవ్రతమొనరింతునిష్టార్థసిద్ధి - గలిగిననను చుసంకల్పించుకొని
యె- జలజలోచనుకటాక్షంబునకొంత- కాలంబునకునొక్క-
కన్యకామణియు- బాలేందుపలెతనభార్యకుగలిగె॥

తా॥ సాధువుస్వదేశంబుచేరి తనగృహిణికి యీసత్య
నారాయణవ్రత మహిమంబెరింగించి నాయభీష్టప్రకారము
నాకుసంతానముప్రాప్తించెనేని నేనావ్రతంబు సాంగంబు
గానెరవేర్చెదనని సంకల్పించికొనిన కొంతకాలంబునకుదన
కులసతియగు లీలావతిగర్భంబుదాల్చి పదియవమాసంబున
క్షపాకరసమానియగు నొకకన్యారత్నముబడసె॥

తో॥ అపుడుసాధుతనసుతకుకళావతి - యనేనా
మంబిడెనంతా॥ యిపుడావ్రతమొనరింపుమని
సతియన- యింతికనియెనోకాంతా॥

తో॥ మనపుత్రికపరిణయసమయంబున- మానుగ
నీసద్వ్రతము॥ పనిబడిచేసెదననలీలావతి- భ
క్తినుండెసంతతమూ॥

తా॥ ఇట్లాకన్యాలలామంబు దినదినప్రవర్ధమానయగు
చు కళావతీనామంబునదనరుచుండె నప్పుడులీలావతిభర్తను
జూచి మృదువాక్యములనిట్లనియె స్వామీపూర్వము సంకల్పిం
చిన సత్యనారాయణవ్రతం బిప్పుడుచేయుమరాయనిన నా

సాధువిట్లనియె మనకుమార్తెకు వివాహముజేయుసమయం
బున తద్వ్రతంబాచరించెదనని భార్యకు సమాధానముచెప్ప
యుండెనంత॥

తో॥ కొంతకాలమునుగడచినపిమ్మట- కూతురు
వైవాహికమునా। సంతోషంబునజేయదలం
చియు-సాధువాకట-శుభదినమునా॥

తో॥ తగినవరునితోడుకరమ్మనిమా-తలకాజ్ఞాపిం
చినను। పొగడొందినకాంచీనగరమునకు-
బోయివెదకిరయనుననూ॥

తో॥ వరయౌవనరూపముసంపదగల - వైశ్యకు
మారునితెచ్చి। కరమొప్పగనిచ్చినగనిసాధు
వు-ఘనముగనాతనిమెచ్చి॥

తో॥ శుభముహూర్తమున కూతురునిచ్చియు -
సొంపుగపెండ్లిజేసెన్। యుభరాద్వ్రరదుని
వ్రతమొనరింపక-నిట్లనిమదిదలపోసెన్॥

తో॥ అల్లుడుతానునుశేరముజేయుట- కధికధన
ముచేకొనియునా। యిల్లుబయలువెడలిరిమో
దంబున - యిల్లాండ్రను విడిచితియునా॥

తా॥ ఇట్లుకొంతకాలంబుగడువ గళావతికి తండ్రివివా
హప్రయత్నంబుసేయన్గమకించి తనమిత్రులతోనాలోచిం
చి తగినవరునినరసిరండనిచూతలబంప వారుతదాదేశంబు
న కాంచీనగరంబునకేగి యప్పట్టణంబుననుండు నొకరూప
యౌవనసంపన్నుండగు వైశ్యకుమారుని వెంటబెట్టుకొనివ
చ్చిరి అట్లేగుదెంచినవైశ్యకుమారునింజూచి యత్యానంద

భరితులై జననీజనకులు బంధుహితవర్గంబు రావించి సుము
హూర్తంబున నాతనికి దమకూతునిచ్చి వివాహంబొనర్చిరి
కాని తాము సంకల్పించుకొనిన ప్రకారము వ్రతము నిర్వర్తిం
పరైరి యనంతరము సాధువును అల్లుండును వ్యాపారనిమి
త్తము బయలుదేరిరి॥

ఖరహరప్రియ రాగం - రూపక తాళం.

చేరమాడజననీ। మహాధనికులైనట్టి వైశ్యులు। చేరమాడ॥
కోరి చంద్రకేతూ। డనియెడి। గురుసుగుణోపేతూ। డారయ
నేలేటి। రత్నసానుపురి। చేరి ముదంబున। సింధునికటమున॥
చేరమా॥ ఆసమయంబున నూ తనవ్రత। మాచరించుటకు
నూ। ధ్యాసలేని వైశ్యుల శపియించెను। తప్పక చెపుదురటం
చును దేవుడు॥ చేరమా॥

తా॥ వైశ్యులు మామ నల్లుండ్రిద్దరును ఆప్రకారము బ
యలుదేరి చంద్రకేతుండను రాజుచే పరిపాలింపబడిన రత్న
సానుపురంబునకుం జని సముద్రతీరంబున విడిచి యల్లుండు
ను మామను చేరమాడుచుండిరి॥

తో॥ అంతటనొక చోరుడు రాజగృహం-బందు ప్ర
వేశించియును నూ। సంతసమున భూషణము లు
గొని తా-జనెను త్రోవబట్టియునూ॥

తో॥ రాజభటులు వెంబడిబడ చోరుడు- రయము
న బేరులకడనూ। పూజితమగు ధనములు
వైచియుపోయె నుకనుపించకనూ॥

తో॥ భటులు వారిని నిద్దరిని బట్టుకొని - ప్రభువు స
ముఖమునను నుంచి। పటుతరముగ జెప్పిరి

యీచోరులు - పాతకులని వాదించీ॥
తో॥ ఆరాజేంద్రుడు కోపోద్దీపితుడై చెరలోపల
నుంచెన్। వారలద్రవ్యంబంతయు తాగొని-
వైశ్యులబహుబాధించెన్॥

తా॥ ఇట్లు వైశ్యులిరువురు చేరమాడుచుండు కాలంబున సత్యనారాయణుండు వ్రతముచేయమరచిన సాధువునుం జూచి దారుణమైనకోపము ప్రజ్వలింప నోయీ నావ్రతమును జేయమరచితివిగాన నీవుదారుణంబగు కష్టమును దుఃఖమును బొందుదువుగాక యని శపియించె. తోడనే తచ్ఛాపానుసారముగా నొకచోరుండు వాలాయముగా రాజగృహంబున నాభరణంబులు దొంగిలికొనిపోయి వానినివ్యాపారము జేయువారికి విక్రయించుచు నొకనాడు రాజభవనంబున రవణంబులు దొంగిలికొనివచ్చుచుండ రాజభటులచే దరుమబడి పరుగిడుచువచ్చి వారివలనిభయంబుచే సముద్రతీరంబున చేరముజేయుచుండిన యిద్దరుకోమట్లముంగలన్ బడవైచిపోయెను. యిట్లు పరుగిడినతస్కరుల నెమకి నెమకి యెంచునన్ గానక నీకోమట్లవశమున నామండనంబులుండుసంగతియెరింగి వారియొద్దికివచ్చి ధనంబురుజువగుటచే నిరువురనుబంధించి రాజువద్దికింగొనివచ్చి రాజోత్తమా, తమభవనరాజంబున పోయినధనంబీచోరులవద్దనున్నయది. వీరు చూడప్రాతదొంగలుగా గనుపడుచున్నారుగాన వీరికిదామాజ్ఞయీవలయుననిన నదేప్రకారము రాజుయాజ్ఞయొసంగె అనంతరము రాజభటులత్కోపంబున వీరికాళ్లుచేతులుసంకెలలచేబంధించి కారాగృహంబునంబడవైచి వారిధనమంతయు రాజుబొక్కసంబుజేర్చిరి॥

సీ॥ అంతనక్కడసాధు వాలయంబునజొచ్చి చోరులు
ద్రవ్యంబుసూరగొనిన । సతిసభార్యయుపుత్రి యన్నవస్త్ర
ములేకతిరిపె పెత్తుచునుండ్రి దీనులగుచు । మరికలావతియొ
క్కమందిరంబునసత్య వ్రతమొనర్పగజూచి వచ్చితల్లి। తో
జెప్పనప్పుడు- తొలుగకతద్వ్రతం బాచరించిరితల్లి యాత్మజ
యును। సత్యనారాయణుండంత సత్కటాక్ష । మునమహా
రాజుస్వప్నమం-దునసువీరి। విడువుమనిచెప్పనారాజువిడిచి
వారి । ధనమునకుద్విగుణంబిచ్చి - జనువనియెను॥

తా॥ ఇట్లుండ సాధువుభార్యయగు లీలావతికొమార్తెయగు కలావతియు, యిరువురు పరమానందంబుననుండ, జోరులువీరియిల్లుదూరి సర్వస్వముదొంగిలించికొని పోయినందున తినగూడుగట్టబట్టయు లేక లేమిడిచే ప్రతిగృహంబున తిరిపెమెత్తికొనుచుండిరి. యిట్లుండనొకానొకదినంబున కలావతినొక్కచో కొందఱు సత్యనారాయణవ్రతంబు జేయుచుండ నావ్రతాచారంబునుజూచుచు నక్కథనువినుచు రాత్రియంతయునుండి మరునాడరుణోదయంబున గృహంబునకరుదెంచిన కుమార్తెనుజూచి కూతురానిన్నటిరేయంతయు నెచ్చటనేమి జేయుచున్నావనియడిగిన తల్లింజూచి, అమ్మాకోరినకోరికల నీడేర్చుంగల వ్రతంబొకయింటను జరుగుచుండ, నతిసంతోషముతో నావ్రతానుష్ఠానమును జూచుచు నక్కథను వినుచుంటిననిచెప్పిన కొమార్తెపలుకులకు లీకపడి కూతురా యీవ్రతంబును సంకల్పించుకొనిన కారణంబుచే కాబోలు మనకిట్టిచెట్టులుసంప్రాప్తించె తత్పరిహారార్థంబు మనము సత్యనారాయణవ్రతము చేయుటకుద్యుక్తులమగుదము. అట్లుచేసిన మనవారుసౌఖ్యముగాధనమా

భుజించికొని గృహంబున కరుగుచుండిరి. వనకుసర్వసౌఖ్యం బులబ్బె. సునకుపోయినధనంబు మరుగవచ్చును గనుకవ్రతం బుచేయుటకు దృఢచిత్తులై యుండవలయునని స్వబంధు యుక్తంబుగా వ్రతంబునాచరించి వ్రతాంతమున స్వామి. నాభక్తయను సల్లిందును శీఘ్రంబున గృహంబునకు రావల యునని ప్రార్థించ దీనపరాయణుండగు నారాయణుండు చంద్రకేతుమహారాజుస్వప్నంబున దర్శనంబిచ్చి రాజానీవు కొద్దిరోజులకుమున్ను కారాగారమందుంచిన సాధుపను కోమటనివానియల్లునిని విడుదలచేయుము వారియొద్దనుండి నీవుగ్రహించిన ధనమునంతయు వారికినొసంగుము. అట్లు నీవియ్యకున్న నీధన పశుపుత్రమిత్రకళత్రాదుల నశిం పజేయుచున్నానని పలికి యంతర్ధానంబునొందె నంతనా రాజు వేకువనులేచి తనసభాభ్యంతరమునకువచ్చి తనమం త్రులకు తనస్వప్నము నెరింగించి బంధీకృతులగు నిద్దరు కోమ ట్లవిడుదలచేయు నట్లానతిచ్చిన భటులుతదాజ్ఞానుసారము గా వారిసంకెలలూడదీసి రాజుమ్రోలనిలిపిరి అనంతరము రాజును వారివిషయము నెరుగక తాజేసిన యపరాధము నకై తన్నుక్షమించునట్లు పలుతెరంగుల ప్రార్థించి యిబ్బడి ధనంబొసగి వీడ్కొలిపెనంత॥

ముఖారిరాగం - అటతాళం.

సత్యనారాయణస్వామి నీపదయుగము స్మరియింపుచుం టినెపుడూ। దేవాదేవా॥ సత్య॥ప్రత్యక్షమైనను పాలించువే గనీ- భృత్యభృత్యుడనుసుమ్మీ। దేవాదేవా॥సత్య॥కృపతోడర క్షించునేపము లెన్నకనన్ను చపలాత్ముడనుమూఢుడా। దే వాదేవ॥ సత్య॥తరమానినుగొనియాడ పరమేష్టికైనను పర

మాత్మపురుషోత్తమా॥ దేవాదేవా॥ సత్య॥ధరణిసందడినా
గదాసమానసవాస - శరణంటినను బ్రోవుమీ॥ దేవాదేవ॥
సత్యనారాయ॥ శ్రీమద్రమారమణ గోవిందో హరిః.

తృతీయాధ్యాయము - సంపూర్ణము.

చతుర్థాధ్యాయ ప్రారంభః.

తో॥ అంతటవైశ్యులుప్రారబ్ధఫలం- బనుభవింపక
సుపోదూ। యెంతవారికేనియుతప్పించుటకిల
లోశక్యముకాదూ॥

తో॥ అనియిటులూగటజెంది-స్వదేశముకరుగుట
కైమార్గమునా।జనుచుండగదేవుడుగనుపిం
చియు సన్యాసిస్వరూపమునా॥

తో॥ ఓసాధూ నీయోడయందునే మున్నదనినగ
ర్వించీ। యాసాధువుపాత్రలెకానిందులో
నర్థములేదనగాంచీ॥

తో॥ సాధూ నీవిపుడాడినవాక్యమే సత్యంబనిస
న్యాసీ। మేధాత్ముడుగాపునసింధువుకటటు
లగుచుండె కృపజేసి॥

తో॥ అంతటసాధూయోడబూచుకొని-యర్థము
లేకుండెననూ। యెంతవచ్చెనికనేమిసేతున
నిమేడ్వసాగె బోరుననూ॥

తో॥ ఆపీందటనల్లుడు- మామనుగనియయ్యామన
గర్వించె। యీమాడ్కి-నిజేసినదిగాని మరి
యేమిలేదు శీఘ్రింజె॥

తో॥ యత్రకడకేగుదమనివారిద్దరునా-క్రిదండికడ

కేగి। స్తుతియించిరిబహుభంగులనట్లని- శో
క మోహములనాగి॥

తా॥ అంతనాకోమట్లు ఇరువురు తమకువాటిల్లిన కష్టములదలంచుకొనుచు, అవశ్యమనుభోక్తవ్యం- కృతంకర్మశుభాశుభం బనువాక్యానుసరణిగా. పూర్వజన్మ లబ్ధపరిపాకంబగు సుఖదుఃఖముల ననుభవింపకతీరదని మదినొక్కింత యూరటజెంది స్వదేశమునుగూర్చిపోవుచుండ మార్గంబున సత్యనారాయణస్వామి త్రిదండివేషధారియై కానంబడి సాధుంజూచి. ఓసాధూ నీవేలచింతిల్లెదవు నీయోడయందేమియున్నయదియని పృచ్ఛజేయ నీవైశ్యులు గర్వించియుండేమిగయుండిననీకేమి దీనియందుధనమున్నయది దీనినపహరింతమనికాబోలు నీవడిగెదవు. యిందులో మాపాత్రసామాగ్రులున్నవికాని వేరొండులేదనిపలిన పలుకులకశ్చెరుహొందిసత్యనారాయణస్వామి ఓసాధూ నీవుపలికినపలుకులు సత్యంబౌగాకయనిపలికి కొంతదవ్వేగి సముద్రతీరంబునవసించెను ఈప్రకారము త్రిదండివెళ్ళిన తరువాత సాధువునిత్యకృత్యములదీర్చికొని యోడయందు ధనమునకు మారుగాలతాదికపాత్రలనుబూచి మూర్ఛజెంది కొంతదడవునకు తెలివొంది హాయని పలవింపదొడంగిన మామగారికల్లుండట్లని చెప్పనారంభించెను మామాయిదిస్వసంకృతాపరాధమునకుందగిన ప్రాయశ్చిత్తముకాని వేరొండుకాదు పరివ్రాజకుండగునాత్రిదండి మనలప్రశ్నజేసినందుకు మనముగర్వించిదుర్లక్ష్యముగాబలుకకక. నిజముబలికి యుందుమేని యిట్టికీడుమనకుప్రాప్తించదు. మనమాతనితో ననృతమాడినందున నాతండుగనలిశాపంబిచ్చె నాశాపఫలంబియ్యదిగాన మ

సమాతనిశరణజొచ్చితిమేని మనలమన్నించుననిన తనయాల్లుని పలుకులకుహర్షమొంది సన్న్యాసికజ్జకుంబోయి యట్లుస్తుతించె. అయితే సన్న్యాసినిజూచి సాధువునిర్లక్ష్యముగా బలికినందుకొక పూర్వకథగలదదివెట్టిదనిన॥ ఒకగ్రామమునందొకప్రభువుగలడు. అతనినిదర్శించి దారిద్ర్యవిమోచనంబు చేసికొనదలచి కడుబీదయగు నొకపండితుండాతనింజేరి తనసమాచారంబంతయు నివేదింప నాప్రభువు వచ్చినపండితుండు గడుమలినాంబరంబులం ధరించియుండుటచే నీతండు సామాన్యుండనియెంచి నాదరింపక వెడలగొట్టుటయు పండితుండువిషాదంబున కొంతదడవుయోచించి ఆడంబరానిపూజ్యానీ॥ యనునొకశ్లోకమును జ్ఞప్తికిదెచ్చుకొని యొకచాకలివానికడకేగి సర్దుకొన్నిమంచివస్త్రంబు లేర్పరచుకొని యవిధరియించి తిరుగా నాప్రభువునేచూచి తనవిద్యాతిశయంబున నతనినానందింపంజేయుటయు ప్రభువుమిగులసంతోషించి పండితునిసత్కరించి నాటదినంబతనిని తనయింటం భుజింపంబిలువ నాతండొడబడి భుజింపంబోవు సమయంబున ముందుగాదడ్డించియున్న పదార్థంబులలో నొక్కొక్కగ్రుప్పెడుదీసి తనవస్త్రంబులపయిం జల్లుటకారంభించినాడట. యిట్టివిపరీతకృత్యంబా యజమానిజూచి ఆర్యోత్తమా మీరిట్లేలజేయుచున్నారని ప్రశ్నజేయనందుకాతండు స్వామీ నిన్నటిదినంబున తమరినినేనుదర్శించినప్పుడీసత్కారంబులించుకైనా జరుగవయ్యె నేడిట్లువుటకుగలంబివస్త్రంబుల మహిమయెగాన తమరీవస్త్రంబులకిచ్చు సత్కారంబేనొల్లనని నాధనవంతునిసిగ్గుపరచి వెడలిపోయినాడటకాబట్టిపకీమాలినసన్న్యాసి వేషముతోవచ్చినందువ

లనసాధువునిర్లక్ష్యముగా బలికినందుచేత నట్టియాపత్తుం
భవించినదనియెంచి సాధువుభగవంతునినియిట్లనివినుతించె॥

కాంభోజిరాగం- అటతాళం.

సత్యనారాయణ।స్వామినాయపరాధ। జాలమెల్లక్షమిం
చుమీ।నిత్యాత్మనిర్ద్వంద్వ।నీమాయగనలేక।మృత్యుంజయుడు
మున్నా। మోసపోయెనుదలప॥సత్యనారా॥ ఆపద్బాంధవజ
గదీ।శ సుందరరూపన। న్నాదరింపవదేమయా।నీపాదపద్మము
లే।నెరనమ్మియున్నాను।కోపించకికనేలు। కోదీనమందారా॥
సత్యనా॥నీసన్మహిమ దెలియ। నేరరబ్జభవాదు।లో సర్వలోకే
శ్వరా।వాసవార్చితనిన్ను।వర్ణింపనాతరమే। మోసంబుగావిం
చె। మూఢాత్ముడనుఖలుడ॥ సత్యనారాయణ॥

ఈప్రకారముసాధువు సన్యాసికడకేగి స్వామీయెఱుగక నేజేసిన యపరాధమునుసైరించి నాకొసంగినశాపముమరలింపుము నారాయణా ఆపన్నివారణా భక్తపరిత్రాణా నీమాయనెఱుంగ చతుర్ముఖపంచముఖషణ్ముఖ సహస్రముఖులకునలవికాదననేనెంతటివాడ శరణాగతుండనగునన్ను రక్షింపుమురక్షింపుము దీనరక్షకాకృపాతరంగితహృదయాపరమపురుషాజగదీశా అచ్యుతాఅనాథరక్షకా హృషీకేశా యనిపలుతెరంగులబ్రార్థింప నప్పరమేశ్వరుండు దయాళుండుగాపున॥క। అనియివ్విధమునసాధువు । వినుతించినసంతసించివిశ్వంభరుడి। ట్లనియెనువ్రతమొనరింపుము । ఘనమగుసౌఖ్యంబులొందగలవనిచనియెన్॥ వ॥ భగవంతుండుసాధువుపైకరుణించి నీవునావ్రతముచేయదప్పినందున నిట్టివైపరీత్యము నీకుఘటిల్లుచున్నదిగాన నీవునేడుమొదలుకొనివ

దలక నావ్రతముజరిగింతు వేని నీకుశుభంబబ్బునని దీవించియుం
తర్ధానంబునొందె॥

తో॥ అంతటనాసాధువునష్టద్ర-వ్యంబుమరలబొం
దియుచూ। సంతోషించియునల్లునితోనా -
సంగతిజెప్పిమఱియును॥

తో॥ దూతనొక్క-రునిస్వగృహంబునకు - దోలిన
వాడటుజనియూ।ప్రీతితోసాధువుభార్యనుగ
నినీ- ప్రియుడ దెవచ్చినడనియూ॥

తో॥ చెప్పినవినిలీలావతిసంతో_షించిసుతకుప్రియ
మునసూ।యిప్పుడుమనవారరుగు దెంచిరట-
కేగుదమనిపల్క-ననూ॥

తో॥ సత్యవ్రతమొనరించియుకూతురు-స్వామిప్ర
సాదముపిడిచీ।నత్యుల్లాసముతో భర్తనుగన
నంబతోబోయెనునడిచీ॥

తా॥ అంతనావైశ్యుండు నష్టద్రవ్యమునుమఱలజెందియిష్టార్థసిద్ధిగలిగినందుకు మిగులసంతసమంది తనయల్లునినుద్దేశించి యల్లుడా చూడుమాయని తనద్రవ్యరక్షకునింబూపియాతనినిజపురంబునకుబంపిన వాడుపోయి సాధువుభార్యనుబాచిఅమ్మా యీపట్టణసమీపపురేవునందు నీభర్తయునల్లుండును బంధువులంగూడిసుఖముగానున్నవారనిన వినిసంతసించికూతురునింబూచి పట్టి నీతండ్రియగుసాధువును నీభర్తయగునాయల్లునిని దర్శించివత్తమురమ్మాయనిన జననివచనంబునకామోదించి తాగావించుచుండిన సత్యనారాయణవ్రతమునుపరిసమాప్తంబుజేసి ప్రసాదంబుభుజింపకనే తల్లిని వెంబడించెను॥

జంఝూటిరాగం-ఆదితాళం.

వారిధిలోఁ గల।జేరుచునుంచెను। వారక శ్రీసత్య।నారాయ ణుడూ॥వారి॥కోరిప్రసాదము।గొనక త్యజించిన।కారణమున నా।కాంతహృదేశుని॥వారిధి॥ధనమును నావను।తప్పక సాధు వు।గనుగొనుచుండగ।కపు వేగంబున॥వారిధిలో॥

ద్విపద॥ అపుడు కలావతియతిశోకమునను-తపియింపగా జూచితండ్రిదుఃఖించె-నంతలీలావతియమితంబుగాను-చింతిం చిభర్తను జేరియిట్లనియె-సత్యనారాయణస్వామిప్రభావ-మ త్యద్భుతముగననలవియుగాదు-గానయీకార్యంబుగావించె నతడె-కానియింకెవ్వరుగారనివగవ-పతిపాదుకలుకలావతి మస్తకమున-నతిభక్తితోదాల్చియగ్నిప్రవేశ-మగుటకుయ త్నింపనప్పుడుసాధు-వగణితంబుగనిట్టులని వేడెహరిని॥

తా॥ కలావతి సత్యనారాయణప్రసాదంబు భుజింపని కారణముచేస్వామికోపించి యాచిన్నదానిభర్తను ధనము తోగూడనోడనునీటముంచెను అనంతరము కలావతితనభ ర్తనుగానమికి మిగులచింతించి భూమిపయిం బొరలిపొరలి యేడ్చుచుండుకూతునుజూచి సాధువత్యంతవగవొంది ఓ రాయిదియేమిచిత్రముయని తత్తీరవాసులజూడగా వారున త్యంతదుఃఖమానసులైరి అనంతరము లీలావతివిశేషురాలై విశేషముదుఃఖించుభర్తనుంజూచి ఓస్వామీ యిప్పుడుమీ యల్లుండును నోడయుంగూడకనుపడవయ్యె దైవములంఘ్య మనుటకు నిదియే తార్కాణంబుగాగాన్పించెడిని సత్యనా రాయణమహాత్మ్యము తెలుసుకొనని నెవ్వరు సమర్థులుఁ చెప్పు చువిలపింప దానినింజూచికలావతియు బంధుజనులును ఏక మై పలవింపందొడంగిరి అనంతరమీకలావతి తనభర్తపాదు

కలనుశరంబునని డుకొని సహగమనంబుజేయ నుద్యుక్తు రా
లాయెను ఇట్టిదశనుండుకన్యచర్యనుజూచి సాధుంపుభార్యతో
గూడ నత్యంతసంతాపంబునొందె॥

ముఖారిరాగం-అటతాళం.

నీవెనాగతివనుచు మదిలో।నిశ్చయంబుగనమ్మితినిహా। దేవ
రా।నమ్ము।గావరా॥ నీవె॥ మాయలోబడ వేయకింకను। మ
మ్ములనురక్షించుసత్యనా। రాయణా।తత్వప।రాయణా॥నీవె
నాగ। నేపములెన్నకతండ్రిపుత్రుని।కృపనుబోంచినపతిబోంపు
ము। కృపణుడా। నధికచపలుడా॥ నీవెనా॥

తే॥ అనియివ్విధమునః నుతించియుతన-యాపు
లతోడనువ్రతమూ।నొనరించెదననిసంకల్పిం
చియు-నొగిజేసెనువందనము॥

తా॥ యిట్లుసాధుంపు హాయీశ్వరా హానారాయణా
యీమాయనీయదిగాబోలుయని భార్యనుజూచియీలలనా
మనమిప్పుడుదడయక సత్యనారాయణవ్రతంబు భక్తియు
క్తంబుగానాచరింతుమేని మనయిష్టార్థంబులు సమకూరును
గానసట్టివ్రతాచరణం బిప్పుడత్యాపేక్షణీయంబని సంక
ల్పించుకొని బంధువులనందరినింబిలిపించుకొని వారికిస్వాభి
ప్రాయంబుతేటపరచి సత్యనారాయణునకు పునఃపునఃప్ర
ణామంబులాచరించెను॥

తే॥ అదిజూచియునారాయణదేవుం-డధికకృపా
రసమునను। ముదమునప్రత్యక్షంబై యప్పు
డు-ముఖ్యముగానిట్లనెను॥

తే॥ సాధూనీకూతురునాకైనప్ర-సాదంబుభుజిం
పకనూ।సాధుంసిగన్గొనవచ్చినపంపులకు-నావ

యుమంచితినసేనూ॥

తా॥ సత్యనారాయణస్వామి సాధువుయొక్కభక్తికిమె
చ్చి ఆనుభక్తవత్సలుఁడుగాన సాధువుంజూచి యోసాధూ
నీకొమార్తె నాప్రసాదంబుఁ డచి మగనింజూచుటకై వచ్చెను
గాన దాజేసిన నేరంబునకిది ప్రాయశ్చిత్తంబుగా నేనిట్లు జేసి
తిననివకాణించినఁదనిసి॥

గీ॥ అపుడుతంత్రికూతునల్లునగనుగొని । యమ్మనీవుప్రబో
యిమూప్రసాద। మనుభవించుమనిననట్లొనరించియు। వచ్చి
చూచెపతినివార్ధికడను॥

తా॥ సాధువుకొమార్తనుజూచి అమ్మానీవువైశంబగృ
హమునకరిగి సత్యనారాయణుని ప్రసాదంబుభుజించి మర
లంజనుదెంచి భర్తనుంజూపుమనియాజ్ఞాపింప నాగాకయ
నితదుక్తప్రకారంబునజేసి తనభర్తనుపొడగాంచెను॥

తో॥ అంతటసాధువుకూతురుభార్యయు-నల్లుడు
బంధులుగూడా।సంతోషంబునవ్రతమొనరిం
చియు-జనిరింటకిధృతితోడా॥

తో॥ ప్రతిపూర్ణిమయందునుసంక్రాంతుల-బాగు
గనిసద్వ్రతమూ। కుతుకముతోగావించియు
పొందిరి-కోర్కెల-నిహముసుపరమూ॥

తా॥ అంతమీదసాధువునుఅల్లుండు భార్యయుఁకుమార్తె
యుసబంధువుగా సత్యనారాయణుని యథావిధిగాపూజిం
చినిజగృహంబునకువెడలి ప్రతిపూర్ణిమయందును సంక్రమ
ణకాలమందును మరియుపుణ్యదినంబులందును సత్యనారా
యణునిపూజచేసి యిహలోకసుఖంబనుభవించి యంత్యం
బనసత్యలోకంబుజెందెను॥

యమునకల్యాణి కాంభోజి రాగం.- ఆదితాళం.

సత్యనారాయణ।స్వామిననుబ్రోవ॥ నిత్యస్వరూప నీ।నిన్నే నెరనమ్మితి॥సత్యనా॥దీనాఘమందార।దితిపుత్రసంహార।సేసునాదనెటభ్రాంతి। నిర్మూలముగను జేయు।సత్యనా॥ నా పాపములబాపి।నయమార్గమునుజూపి। చేపట్టిబ్రోవుమన్నా శ్రితభక్తపరిపాల॥సత్య॥కరుణింపవేమీ వేళ। కమనీయగుణజాల।ధరణిలోనందడినాగ। దాసమానసవాస॥సత్యనారా॥

శ్రీమద్రమారమణ గోవిందోహరి॥

చతుర్థాధ్యాయము - సంపూర్ణము.

పంచమాధ్యాయప్రారంభము.

తో॥ భాసురముగతుంగధ్వజుడనుజన - పాలకు
డొక్కడుగలడూ। మోసముజెందెనుహ రి
నైవేద్యము-మొనసి భుజింపకనతడూ॥

తో॥ ఆతుంగధ్వజుడొక్క-నాడువే- టాడుటకడవి
కిజనియూ। ఘాతుకమృగముల నెల్లవధించి
యూ-కడుబడలికతోన్మ్రయూ।

ద్విపద॥ ఆరాజువటమూలమందువసించి - చేరువనొక చోటజేరిగోపకులు - సత్యనారాయణస్వామివ్రతంబు నత్యంతభక్తితోనాచరింపగను - ధనమదంబున రాజుదండమర్పింప- జనకున్నగోపకుల్ సత్యదేవునకు - చెలగనివేదనజేసి ప్రసాద- మలరాజుసాన్నిధ్యమందుంచివారు- తరువాతభుజియించితగనుండరంత - ధరణీశుడాప్రసాదంబుత్యజించి- చనినకతంబుననకలమైనట్టి- ధనమునశించెనుతనయులునూర్గు- రునుమృతించినజూచిరూఢిగానిదియు - ఘనసత్యదేవుని

...ర్యముం చెరిగి॥

తా॥ ప్రజలబాలించుటయందాసక్తిగల తుంగధ్వజుండను రాజొకండుగలడు అతడుసత్యనారాయణునిప్రసాదంబు నుత్యజించి దుఃఖంబునొందె నదెట్లనిన ఒకానొకసమయంబున నీరాజుమృగయావినోదార్థంబు గాంతారంబునకుంజని యందలివన్యమృగంబుల జమరిసమయించి తత్పరిశ్రాంతిచే మిగులబడలి నొకవటవిటపంబుక్రిందవసియించియుండె. తత్సమీపంబునగొందఱు గోపకులుభక్తియుక్తంబుగా బంధువులతోగూడి సత్యనారాయణుని బూజించుచుండ నీరాజు రాజ్యమదగర్వముచే నచ్చటికిరుగక నమస్కారంబునుంజేయకుండె ననంతరముగోపకులు సత్యనారాయణునకునివేదింపబడినప్రసాదమును రాజుసాన్నిధ్యంబుననుంచి తామెల్లరును సత్యనారాయణునినైవేద్యప్రసాదమును సమృద్ధిగా నారగించిరిగాని యీరాజాధముండుమాత్రము దనముందరవారిడినప్రసాదమును భుజించకపోయెను. ఇట్లు భగవదర్పితప్రసాదమును యీరాజు ధనమదంబున నిషేధించిన కతంబుననీ రాజపుత్రులునూర్గురు నొక్కతరి మడిసిరి. ధనధాన్యంబులు నేలపాలయ్యె, నంతనాభూపాలుం డిట్టిదోసంగులుపొసంగినది సత్యనారాయణుని కృపదొలంగిన కారణంబున ననిస్పష్టముగనెరింగి॥

అయితే యీతుంగధ్వజుడను రాజు రాజ్యమదంబున సత్యనారాయణప్రసాదము బుచ్చుకొనక విడిచివెళ్ళినట్లియిప్పుడీలోకంబునకూడా కొందఱు.

సీ॥ ఎక్కువకులమందు నేజనించితినాదు కుల... ...ప

నుటయుకులమదంబు । సకలశాస్త్రంబులుచదివివంచించితి నధికుడననుటవిద్యామదంబు । స్నానసంధ్యాద్యనుష్ఠానుండ నేననిమదినుబ్బుటయు తపోమదముసుమ్మీ। ద్రవ్యంబునావద్ద దండిగానున్నది యనిగర్వపడుటయు ధనమదంబు। బలవం తుడనువయసుగలవాడవైరుల వధియింతుననుటయౌవనమ దంబు। ధరనునావంటిసుందరుడు లేడని నిక్కిరూఢిగాడిరుగు టరూపమదము। అఖిలరాజ్యాధిపత్యమునాకుగలదని రంజి ల్లుచుండుటరాజ్యమదము। అవనిలోనేనుసదాచారవంతుడ శ్రేష్ఠుండననుటయు శీలమదము॥ అష్టమదములువిడచినశిష్ట పరుడు। పుణ్యపురుషుండు వైకుంఠపురమునుండు। రమ్యగుణ ధామభద్రాద్రిరామసత్య । కామకరుణాలలామ లోకాభి రామ ॥ అనుపద్యానుసారముగ నేనుకులశ్రేష్ఠుండననియు నేనువిద్వాంసుండననియు నేనుధనవంతుండననియు నేనుత పోనిష్ఠుండననియు నేనుబలవంతుండననియు నిట్లునేను లనేక మదంబులచే దేవాలయములయందుగాని హరిభజనజేయు స్థలములయందుగాని పంచియిచ్చునట్టి ఫలాహారము లోన గుభగవన్నివేదితప్రసాదము ముందుగా తమకివ్వలేదని త త్ఫలాహారముపరిత్యజించి వెళ్ళుచున్నారుగాని అట్లుపరిత్య జించివెళ్ళుట యుచితంబుగాదు, ఎందువల్లనంటే కులాధికు డైనను ధనాధికుడైనను విద్యాధికుడైనను తత్తత్కులధనవి ద్యాసంబంధమగు మదములులేకవర్తించుట మంచిదనువిష యమందరికిని తెలిసినదేకదా. కాబట్టినేనిట్టియధికారిని నాకు ముందుగా ఫలాహారాదులివ్వలేదన్నప్పుడే తత్సంబంధమ ట్టుగానే యేర్పడుచున్నదిగాన మదముగలిగి

యుండుటమంచిదిగా నేరదు. మఱియును॥ మత్తకోకిల॥ స్వచ్ఛమైనఫణంబుమీఁదలం చక్కఁబట్టి మథింపఁగా। బుచ్ఛమేటికి మాకుబట్టను బూరుషత్వముగల్గి మే। మచ్ఛమైనతపోబలాధ్యయనాన్వయంబులవారమై। యిచ్ఛయింతు మెతుచ్ఛవృత్తికినింకమాకుఘనాగ్రముల్॥ పూర్వము దేవతలును రాక్షసులునుగూడి క్షీరసముద్రములో మందరపర్వతమునిడి వాసుకియనుసర్పరాజును నాపర్వతమునకుత్రాడుగాఁజుట్టి మథించుటకు ఆసర్పముయొక్క శిరము దేవతలుబట్టుకొనబోగా రాక్షసులిట్లనిరి. మీరుపరిశుద్ధమైన శిరస్సుఁబట్టుకొని మథించుచుండగా మేముతోకను బట్టుకొనెదమా పౌరుషత్వముగలిగి పరిశుద్ధమైనతపస్సుబలను వేదాధ్యయనముఁగలవంశములవారమైయుండియు నీచవృత్తికంగీకరించెదమా అంగీరించమని చెప్పి మాకుఘనాగ్రములివ్వండని బలవంతముగా దేవతలుబట్టుకొనబోవు శిరస్సులాగుకొని ముందుగా తాముశిరస్సుబట్టి మథింప కొంతసేపటికి యాసర్పము విషము గ్రక్కిన నావిషాగ్నిలోబడి కొందరురాక్షసులు మృతినొందిరి. వెనుకతోకబట్టుకున్న దేవతలు సుఖముగానుండిరిగనుక ముందుగామాకు ఫలాహారాదులివ్వవలయునని తొందరపెట్టుటయుకూడా నాలాగేయున్నదిగాన భగవత్ప్రసాదమెప్పుడైననుదొరుకుటే ముఖ్యముగా నెంచవలయునుగాని నిషేధించివెళ్ళుట తుంగధ్వజాదులకువలెనే హానిప్రదంబగునని తెలియవలెను, మరియు నీవిషయంబున కొక్క ప్రబలప్రమాణంబుగలదదిఎట్టిదనిన మున్ను ధర్మరాజుచేయు రాజసూయయాగంబున కృష్ణునిముందుగా పూజించుట కోర్వక

౫౭ శ్రీ సత్యనారాయణవ్రతమాహాత్మ్యము-హరికథ.

శిశుపాలుడనువాడు గర్వాలాపంబులాడినశించెనది సవిస్త
రంబుగా వచించెద వినుండు॥

క॥ శంతనతనూభవుండు ప్ర। శాంతుడుదత్రక్రతుప్రచూ
చిసంతుష్టుండై। యంతకతనూజునకుధృతి। మంతునకత్యం
తధర్మమతికిట్లనియె॥ ౧॥ మత్తకోకిల॥ స్నాతకుండునబు
త్విజుండును సద్గురుండును నిష్టుడు। న్భూతలేశుడు సంయు
తుండును బూజనీయులు వీరిలో। ప్రీతినెవ్వడు సద్గుణంబుల
పెద్దయట్టి మహాత్ముని। ఖ్యాతి బూజితు జేయుమో కౌని గౌ
రవాన్వయవర్ధన॥౨॥ వ॥ అనినసట్టివాక్యంబు నాకర్ణించిం
పుమసిన ధర్మరాజునకు భీష్ముండిట్లనియె॥౩॥

సీ॥ రోదసీకుహరంబు రుచిరాంశుతతిజేసి యర్కుండు
వెలిగించునట్టులమృత। సందోహనిష్యందచంద్రికజేసి శీ
తాంశుడానందించునట్లుసకల। జనులకుదనసైన సదమల
ద్యుతిజేసి తనరంగ నెజంబు లేనదుదాన। చేయుచునన్నస
త్త్వైశ్వర్యంబు పుండరీకాక్షుడు కృష్ణుడనాదినిధను। డబ్జనా
భుడుండనఘుణ్యంబుగొనగనిం। దహాకలోరులుగలరె యు
జ్ఞపురుషు। నఖిలలోకపూజ్యునచ్యుతుబూజింపు। మధిపయ
దియచూపెయజ్ఞఫలము॥ ౪॥ వ॥ అనిన భీష్మువచనంబున న
ప్పుడుసహదేవోపనీతంబైన యర్ఘ్యంబర్హణీయుండైన వా
సుదేవునకు శాస్త్రోపదిష్టవిధానంబున ధర్మతనయుండిచ్చి
నదానింజూచి సహింపనోపక శిశుపాలుండుపాలంభన
పరుండై యధోక్షజునాక్షేపించుచు ధర్మరాజున కిట్లనె॥
అవనీనాథులనేకులుండగ విశిష్టాచారులార్యుల్మహా। ది
...లు పల్వురుండగ ధరిత్రీనాథ గాంగేయుడు।

ద్వైపాయనంబున గృష్ణగప్తచరితు న్వ్యాష్ణైఁయుబూజిం
చిసి । యవివేకంబెఱుగించితిందరకు దాశార్హుండుబూజా
ర్హుండే॥ ౬॥ చ॥ కడుకొనిధర్మతత్వ మెఱుగంగనశక్యము ధ
ర్మబాహ్యుని। న్నొడబడఁగప్తద్వైకరపి యుత్తములుండగవా
సుదేవుడన్ । జడునకుబూజయిమ్మని విచారవిదూరుడు భీ
ష్ముడెంతయున్ । వెడగుదనంబునన్ బనిచెవృద్ధులబుద్ధుల
సంచలింపవే॥ ౭॥ చ॥ ఇతనికిగూర్తురేని ధనమిత్తురభీష్టము
లైనకార్యముల్ । మతినొనరింతురిష్టుడని మంతురుగాకమ
హాత్ములైనభూ । పతులయువిప్రముఖ్యులసభన్ విధిదృష్ట
విశిష్టపూజనా। యతివిధికీతడర్హుడనియచ్యుతునర్చితు జేయ
బాడవే॥ ౮॥ సీ॥ ఈతండువృద్ధని యెఱిగిపూజించితే వ
సుదేవుడుండంగవసుమతీశ । ఋత్విజుండనివిచారించిపూజిం
చితే ద్వైపాయనుండుండధర్మయుక్తి । నాచార్యుడనివిన
యమ్మునబూజించితే కృతమతుల్ ద్రోణుండు కృపుడునుం
డ । భూనాథుడనిమోదు బుద్ధిపూజించితే యాదవుల్ రాజు
లేయవనిలోన । బూజనీయులైనపురుషులలోపల । నెవ్వడ
య్యెగృష్ణుడిట్టులేల । బూజ్యులైనవారిబూజింపనొల్లక। భీ
ష్మపలుకు జేసెదేలవైతి॥ ౯॥ చ॥ పురుషవిశేషుడుత్తముడు
బూజ్యుడు రాజులలోన నీయుధి । ష్ఠిరుడనినీగుణావళిప్రకటిం
పనునంబున సమ్మిధారుణీ । శ్వరులఁభవన్ముఖంబునకువచ్చిన
నిందరకీవ్విధంబునన్। బరగనఁజ్ఞసేయుటెది పాడియెధర్మ
పెధర్మనందన॥ ౧౦॥ క॥ నీవెఱుగకయిచ్చినసిధి। నావిషయ
మెయనిమనంబు నస్వగపకల । జ్ఞానిరహితుడ్రై ఘర్ఘ్యము।
గోవించుడుగొనియెదనకు గొనుకుచినంబే॥ ౧౧॥ క॥ చన

చేడికిదారక్రియ । యును జెపిటికిమధురగీతి యనుజీవునకే ।
త్యనుపమసురూపదర్శన । మును జేయుటబోలుకృష్ణు బూ
జించుటిలన్॥ ౧౨॥ ఉ॥ ఈయవనీశ్వర ప్రవరులిందఱునిన్నె
నగంగనిట్లుకా । జేయుదెధర్మరాజనువిశేషసమాఖ్య నిరర్థ
కంబుగా । ధీయుతయంచుధర్మజ నదీసుతకృష్ణుల నగ్గులాడు
చున్ । బోవెసభన్ దొరంగి సహపుత్రబలుండయి చైద్యు
డల్క-తోన్॥ ౧౩॥ వ॥ ఆశిశుపాలుపిరుందనచని ధర్మనంద
నుండువానిన్ బ్రియవచనంబుల ననునయించుచు నిట్లనియె॥
౧౪॥ క॥ భూరిగుణోన్నతులనదగు । వారికిధీరులకుధరణి
వల్లభులకువా । క్పారుష్యముచను నేమహా । దారుణమగువి
షముకంటె దహనముకంటెన్॥ ౧౫॥ ఉ॥ ఆదిజుడైనబ్రహ్మ
యుదయంబున కాస్పదమైనవాడు వే । దాదిసమస్తవాఙ్మ
యము లందుబ్రకాశితుడైనవాడులో । కాదిత్రిలోకపూజ్యు
డని యాత్మనెఱింగి పితామహుండుదా । మోదముజెప్పె
బూజ్యుడని యుక్తమెకాకిది యేమిదోసమే॥ ౧౬॥ క॥ పర
మార్థప్రతిభదమో । హరునచ్యుతుభీష్ముడెఱిగి నట్లెఱుగగ
నే । కరిదిశిశుపాలపెద్దల । చరితంబులనెరిగిపలుక శక్యమె
యందున్॥ ౧౭॥ క॥ గుణుడనిసమస్తలోకో । త్తరుడనినీ
కంటెవృద్ధతములైనన రేశ్వరులచ్యుతుడర్చితుడని । కరమభి
నందింపనీకు గాదనదగునే॥ ౧౮॥ వ॥ అనియాశిశుపాలుం
బట్టువరచుచున్న ధర్మరాజునకు భీష్ముండిట్లనియె॥ ౧౯॥ ఉ॥
పాలితదుర్నయుండు శిశుపాలుడుబాలుడు వీనినేలభూ ।
పాలకనీకుబట్టువఱుపన్ మఱిధర్మువెఱుంగనీనికిం । బోలు
నె రాగకోప పరిభూతమనస్కున కల్పరాజ్యుల । త్మీలల

నాంధబుద్ధికని మిత్త్రమహత్పరవాదశీలికిన్ ॥ ౨౦ ॥ వ ॥ అ
నిధర్మరాజువారించి శిశుపాలుం జూచి భీష్ముండిట్లనియె ॥
౨౧ ॥ చ ॥ అవినయబుద్ధివై హరికి నర్ఘ్యమయోగ్యమయం
టివీవుమూ । ర్ఖవుశిశుపాలయింకఁబలుకన్ వలయున్ సభ
లోననున్నయీ । యవనిపులెల్లనాతనిదయం బరిముక్తులు
వానిచేతనా । హవజితులందదీయశరణార్థులుగాఁ గొరుల
య్యాచెప్పుమా॥ ౨౨॥ గీ॥ ఉత్తమజ్ఞానవృద్ధు వాఁ డుండ డేనేని ।
బాలుఁడయ్యును బూజ్యుండు బ్రాహ్మణుండు । క్షత్త్రియుఁడు
పూజ్యుఁడమితవిక్రమసమృద్ధి । నుర్వీపతులలోనధికుఁడై యుం
డేనేని ॥ ౨౩॥

క॥ ఈరెండుకారణములను । రారాతియ యర్ఘ్యమున
కునర్హుఁడు జగదం । ధారుండు మాకు కాదుస । దారాధ్యుఁడువి
ష్టపత్రయీవాసులకున్ ॥ ౨౪॥ క॥ వృద్ధులలోకలఁడయ్యున్నను ।
బుద్ధియె యెవ్వరికివారిఁ బూజింపంగా । సిద్ధరణేశులలో గుణ ।
వృద్ధునిఁ బూజించి మిత్త్రవిక్రముభక్తిన్ ॥ ౨౫॥ క॥ పూజితులు
తృప్తులగుదురు । భూజనులోరులచ్యుతుండు బూజితుఁడగు
చున్ । తేజమున జగత్త్రితయము । పూజితమై తృప్తిఁబొందుఁ బు
ణ్యసమృద్ధిన్ ॥ ౨౬ ॥ సీ॥ బుద్ధియు మనమును బురుషుండు నవ్యక్త
మగుచున్నప్రకృతియు నంబరంబు । ధరణియు దరణియు దహ
నుండు జంద్రుండు గాడ్పును దిక్కులుఁ గాలములును । దానయై
జంగమస్థావరాత్మకమైన సకలభూత ప్రపంచంబు నెల్ల । దన
దివ్యశక్తిపైఁ బాల్పినసర్వాత్ము సర్వభూతేశ్వరు సర్వవంద్యు ।
నధికయోగసిద్ధి నాత్మకులకుమహా । యోగివరులు తత్వయుక్తి
జేసి । మఱిఁగినట్లునీకునెఱుగంగఁ బోలునే । యనుచు భీష్ముఁడన్న

యవసరమున॥చ॥ ఎడపగ నర్ఘ్యమచ్యుతునకచ్చితనిచ్చిన దీని
కే మొసం। బడమని దుర్జనత్వమున బలెక్రొడు వీరుల మస్తకంబు
లై। నిడెదమెదనంచు రాజరణ మెత్తె సభన్ సహదేవుఁడట్టి చో।
నుడుగ సభాసదుల్ పలుకకుండిరి తద్దయు భీతచిత్తులై॥చ॥ చెలువు
గ బుష్పవృష్టి గురిసెన్ సహదేవుపయిం దివంబునన్। వెలయఁగ
సాధువాదములు వీచె సభాసదులెల్ల విస్మయా। కులితమనస్కు
లైరి తనకుం జెయి గృష్ణమృగాజినంబునన్ । బలునురుపీచు
చుంగల మహాబంధుఁడు నారదుఁడాడె వేడుకన్॥

ముఖ్యతాత్పర్యము॥ పూర్వము ధర్మరాజు జేయుచున్న రాజసూయయాగమును జూచి సంతోషించి శాంతుండగు భీష్ముండు ధర్మరాజునకిట్లనియె యుధిష్టిరా యీసభలో నొకగుణవృద్ధుని వెదకి పూజింపుమనిన నట్టివాడెవ్వడో చెప్పుమన భీష్ముండు భగవత్స్వరూపుండగు కృష్ణమూర్తికంటే పూజార్హులితరులు గానరారు గాన కృష్ణమూర్తిని పూజింపుమనిన ధర్మరాజు ప్రకారము గృష్ణునర్చించినం జూచి శిశుపాలుండు మండిపడె ధర్మరాజును జూచి నీవు భీష్మునిదుర్బోధచేత యీసభలో రాజశ్రేష్ఠులును బ్రాహ్మణోత్తములును నేకులుండగా దుర్నడవడిగల కృష్ణుడను గొల్లవానిని ముందుగా పూజించి నీయవివేకమిందరికిని తెలియజేసితివని కృష్ణమూర్తిని భీష్ముని ధర్మరాజును నిందించి యీసభలో నేనుండకూడదని తనపుత్రమిత్రబాంధవసహితముగా శిశుపాలుండలిగి పోవుచుండంగని ధర్మరాజు వెంటనే పోయి సభవారందఱును కృష్ణమూర్తిని పూజించుటకు సమ్మతించియుండగా నీవొక్కరుడవు మాత్రము సమ్మతించక అలిగిపోవుట యుచితంబుగాదని మంచిమా

టలతోనెంత జెప్పినను వినకున్న సమయంబున భీష్ముడు ధర్మరా
జుతో నీవాతనిని బతిమాలనేల విడువుమని ఈశిశుపాలుండుచి
న్నతనమునుండియు దురాలోచన జేయువాడే కాడాయను
చుండ సహదేవుండాగ్రహించి మేముకృష్ణమూర్తిని పూజించి
తిమి పూజించినందుకు దుర్జనత్వము చేత మేమొప్పుకోమను ప
రాక్రమశాలులనే త్తి మీద దన్నెదనని పాదంబెత్తెను అప్పుడు
శిశుపాలుండు యుద్ధసన్నద్ధుడైనంగని కృష్ణమూర్తి చక్రంబు
చే వాని శిరచ్ఛేదనంబు గావించెను కాబట్టి వారికి ముందు గాఫ
లాహారమివ్వనేల వీరికి ముందుగా ఫలాహారమివ్వనేలనని దు
రభిమానగ్రస్తులై అలిగిపోవుట ధర్మంబుగాదు అటయితే ప్ర
సాదంబులోనగునవి అందరికంటె వెనుక బుచ్చుకొనుట నిం
ద్యంబు గాదాయనిన దేవతాధితి శేషోపజీవివగుము అను భా
రతోక్తి చొప్పున ముందుగా బుచ్చుకొనుటయే నింద్యంబు గాని
వెనుక బుచ్చుకొనుట నింద్యంబు గాదు మరియు భృత్యవర్గంబు
గుడిచిన పిదప గుడుచు నాతడమృతాసి తన సేవకులలోనగు
వారందఱు భుజించిన తరువాత భుజించుట అమృతమును భు
జించుట యగునను భారత ప్రమాణానుసారముగా ఫలాహా
రములోనగు భగవత్ప్రసాదంబెవ్వడైనను మహాభక్తి శ్రద్ధల
తో గ్రహించవలసినది గాని వేరొండు గాదు॥

శ్రీమద్రమారమణగోవిందో హరి॥

వ॥ అప్పుడు తుంగధ్వజుండు॥

తే॥ విలపించుచు గోపకులు పూజగా- వి చుస్థలం
బునకేగి। సలలితముగ పూజించెను రాజా-స
త్యదేవునకు లోగి॥

తో॥ అంతటదేవునికృపచేతనయులు - నఖిలైశ్వ
ర్యంబులునూ। వింతగనెప్పటివిధమునగనుప
డెపిష్టమాయచేధరనూ॥

తో॥ ఆతుంగధ్వజుడఖిలైశ్వర్యము- లనుభవించి
యంతమునా।కంతుజనకులోకంబునకేగెను
కడువడిసంతోషమునా॥

తా॥- తుంగధ్వజుండుదుఃఖించుచు గోపాలురు నుంచు
బూజజేయుచున్నస్థలంబునకరిగి సత్యనారాయణవ్రతంబు
నుగోపాలురతోడంగూడి యధావిధిగా బూజసేయనా
రంభించెను ఇట్టిపూజపరిసమాప్తంబుకాగానే సత్యనారా
యణస్వామిఅనుగ్రహముువలన తాబోగొట్టుకొనిన నూర్గు
రుపుత్రులు పునస్సంభూతులైరి పోయినధనధాన్యంబులెప్ప
టియట్లుతనకులభించెను ఆబలబహుకాలమువరకు నీరాజు
ఇహలోకసౌఖ్యములనుభవించి యంతమందు సత్యలోకం
బుజేరెను॥

తో॥ కడుదుర్లభమగునీవ్రతమెవ్వరు-గావించినక
థవినినా। పుడమిసుఖంబులు బొందియుము
క్తి-బోదురుదేహాంత్యమునా॥

జంఝూటిరాగం- ఆదితాళం.

సారమయినదియీ। సత్యనారాయణ । స్వామివ్రతంబు
ను। సలిపినశుభమూ॥సార॥ ధరహీనుండాగి। తప్పకచేసిన।
ధనవంతుండగు। తధ్యముభువిలో॥ సారమయి॥ భీరుడుజేసి
న। ధీరుండగునురి।వారకబద్ధుడు। వడిముక్తుండగు॥ సార॥రో
గపీడితుడు। బాగుగజేసిన। రోగమువిడియా। రోగ్యతబొం

...ను॥ సారమయి॥ సంతులేనిజన। సంఘముజేసిన। సంతా
నంబును। సర...సనగల్గును॥ సారమయి॥ సకలకోరికలు। సమ
కూరునుభువి। ప్రకటితముగసద్భక్తినోనర్చిన॥ సారమయి॥

పూరికల్యాణిరాగం- ఆదితాళము.

నారదవందితసత్య। నారాయణబ్రోవరా। పారావా
రశయననాదు। పాపములనుబాపరా॥ నారదా॥ సారసా
క్షరావదేర। సాగరాకన్యావరా। ఘోరదానవాటవికు।
ఠారసజ్జనమందారా॥ నారద॥ పాపినిద్రోహినినీదు। పాద
పుగోరినాడరా। కోపముజేయకనన్ను। గొబ్బునదయజూడ
రా॥ నార॥ ధరణిలోనసుందడరాగ। దాసునిపాలించరా।
స్థిరముగనారోగ్యమొసగి। దేవదేవశ్రీకరా॥ నారద॥

కాంబోజిరాగం- అటతాళం.

ఆరతివ్వరెసత్య। నారాయణునకు। మీరారూఢముగుభ
క్తితో। సారంబులేనిసం। సారాబ్ధిదాటించె। నారిజాక్షున
కుక। ర్పూరంబువెలిగించి॥ ఆరతి॥ పరమాత్మునకుసర్వ।
పాపవిధ్వంసునకు। భవబంధమోచనునకూ। తరుణులంద
ఱుభక్తి। తాత్పర్యమునుగలిగి। మెరయుచున్నట్టిబం। గరుప
ళ్లెరములతో॥ ఆరతి॥ ధరనుసందడినాగ। దాసపోషకుడైన
దైవాలలామునకునూ। కరిరాజవరదునకు। కలుషౌఘదూరు
నకు। పరమానందంబుతో।పడతులందరుగూడి॥ ఆరతివ్వరె॥

బేగడరాగం - అటతాళం.

ఆరతివ్వరెయిందుముఖులూ। సత్య। నారాయణునకు।
మన్ననతోడసఖులరా॥ ఆరతి॥ ఆరూఢిగాగొల్వ। నతనిపాద
ములూ। కారుణ్యమునసిచ్చు। కామితార్థములు॥ ఆరతివ్వ